

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 20 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 23




# కర్రెగుట్ట అడవుల్లో ఎన్‌కౌంటర్ కలకలం..!

ఆపరేషన్ కగార్-2'లో కూంబింగ్ ఉధృతి

అగ్రనేతల వేటలో ప్రత్యేక దళాలు

భద్రతా దళాల విస్తృత గాలింపు

మార్చి 31 కౌంట్‌డౌన్ నేపథ్యంలో సరిహద్దు అడవుల్లో అప్రమత్త పరిస్థితులు

ములుగు సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్: తెలంగాణ-ఛత్తీస్‌గడ్ సరిహద్దులోని కర్రెగుట్ట అటవీ ప్రాంతం మరోసారి తుపాకుల మోతలతో ఉద్రిక్తంగా మారింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పరిధిలో గురువారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల ఘటనలో ఐదుగురు మావోయిస్టులకు పైగా మృతి చెందినట్లు భద్రతా వర్గాల ప్రాథమిక సమాచారం వెలువడింది. గూఢచారి సమాచారంపై ప్రత్యేక దళాలు లోతట్టు అడవుల్లో విస్తృత కూంబింగ్ చేపట్టగా, మావోయిస్టులు కాల్పులకు దిగడంతో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించి పూర్తి మిగతా 2లో..



## పోలీస్ క్రీడల్లో జోరు కొనసాగిస్తున్న వరంగల్ కమిషనరేట్

2 లో

## అమ్మల చెంతనే చిన్నారులు

కలెక్టరేట్ లో శిశు సంరక్షణ కేంద్రం

చిన్నారుల తో ప్రారంభించిన కలెక్టర్, డీసీపీ





7 లో

## కేసీఆర్ ను జాతిపితగా చెప్పుకోవడం సిగ్గుచేటు

దేశానికి రాష్ట్రానికి జాతిపిత ఒక్కరే ఉన్నారు ఆయనే మహాత్మా గాంధీ

అధికారం పోయినా కల్వకుంట్ల కుటుంబానికి అహంకారం తగ్గలేదు

కల్వకుంట్ల కుటుంబంలోని ప్రతీ ఒక్కరూ కేసులలో ఇరుక్కున్నారు

ఇంకా ఎన్ని రోజులు తెలంగాణ సెంటిమెంట్ తో రాజకీయాలు చేస్తారు

నూతన సర్పంచులు, కౌన్సిలర్లు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## పోలీస్ క్రీడల్లో జోరు

### కొనసాగిస్తున్న వరంగల్ కమిషనరేట్



హనుమకొండ, ఫిబ్రవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య: సైబారబాద్ కమిషనరేట్ లో ప్రారంభమైన రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు మూడవ రోజైన గురువారం కూడా జోరును కొనసాగి స్తున్నారు. ఈ క్రీడల్లో ఇప్పటి వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్కు చెందిన క్రీడాకారులు మొత్తం 42 పతకాలను సాధించగా ఇందులో 9 స్వర్ణ పతకాలు, 15 రంజిత పతకాలు, కాంస్య పతకాలు 18 ఉన్నాయి. ఇప్పటి వరకు సాధించిన పతకాల్లో ప్రధానంగా అర్చరీ క్రీడల్లో పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేస్తూ గురువారం ఇండియన్ ఒలంపిక్ విభాగంలో ఎస్.ఐ అనిల్ కుమార్ స్వర్ణం గెలుచుకోగా, మరో క్రీడాకారుడు చలపతి కాంస్య పతకాన్ని సాధించాడు. ఇదే ఆర్చరీ క్రీడాంశంలో టీం విభాగం వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు ఎస్.ఐ అనిల్ కుమార్, ఎస్.ఐ మహేందర్ కానిస్టేబుళ్ళు రాహుల్, చలపతి బృందం స్వర్ణ పతకాన్ని సాధించారు. మరో క్రీడాంశంలో హ్యామర్ త్రో లో కానిస్టేబుల్ సురేందర్ సువర్ణ పతకం గెలుచుకోగా, వెయిట్ లిఫ్టింగ్ లో మహిళా కానిస్టేబుల్ భువనేశ్వరి రజిత పతకాన్ని సొంతం చేసుకుంది. పవర్ లిఫ్టింగ్ క్రీడలో కానిస్టేబుల్ కళ్యాణి రజితం, హెడ్ కానిస్టేబుల్ సుజాత, లత, కానిస్టేబుల్ సర్వేశ్ కాంస్య పతకాలను సాధించారు. అలాగే మరి కొన్ని క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో ఫైనల్స్ చేరుకోవడంతో పతకాలను ఖాయం చేసుకున్నారు. ఈ సందర్భంగా పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీం మేనేజర్ నాగయ్య క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

# కర్రెగుట్ట అడవుల్లో

# ఎన్‌కౌంటర్ కలకలం..!

మొదటి పేజీ తరువాయి..

వివరాలపై అధికారిక ధృవీకరణ ప్రక్రియ కొనసాగుతోంది.

### అగ్రనేతల వేటలో ప్రత్యేక దళాలు

కేంద్రం చేపట్టిన నక్సల్ రహిత భారత్ లక్ష్యంలో భాగంగా కొనసాగుతున్న 'ఆపరేషన్ కగార్-2'లో ఈ గాలింపు చర్యలు జరుగుతున్నాయని భద్రతా వర్గాలు పేర్కొంటున్నాయి. మావోయిస్టు అగ్రనేతలు దేవ్జీ, సోది, బడే చొక్కారావు వంటి నాయకుల కదలికలపై నిఘా పెంచిన నేపథ్యంలో కేంద్ర రిజర్వ్ పోలీసు దళం, కోబ్రా కమాండోలు, గ్రేహౌండ్స్ ప్రత్యేక బృందాలు, జిల్లా రిజర్వ్ గార్డు బలగాలు సమన్వయంతో అడవుల్లో గాలింపు కొనసా గిస్తున్నాయి. సుమారు ఐదువేల మంది భద్రతా సిబ్బంది ఈ ఆపరేషన్లో పాల్గొంటున్నట్లు సమాచారం. సరిహద్దు అటవీ ప్రాంతాల్లో భారీ బలగాల మోహరింపు పెరగడంతో స్థానికంగా అప్రమత్త వాతావరణం నెలకొంది.

### గడువు సమీపంలో

### కట్టుదిట్టమైన వ్యూహం

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించిన మార్చి 31, 2026 గడువు నేపథ్యంలో దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తం చేయాలనే లక్ష్యంతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆపరేషన్లు వేగవంతమయ్యాయని అధికారులు సూచిస్తున్నారు. కర్రెగుట్ట వంటి సరిహద్దు అడవులు గతంలో కూడా మావోయిస్టు కదలికలకు కేంద్రంగా ఉండటంతో భద్రతా దళాలు దీర్ఘకాలిక వ్యూహంతో కూంబింగ్ కొనసాగిస్తున్నాయి. అడవుల్లో ఇంకా ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉండటంతో మరిన్ని ఎదురుకాల్పులు జరిగే అవకాశ ముందని భావిస్తూ బలగాలు అప్రమత్తంగా గాలింపు కొనసాగిస్తున్నాయి. పూర్తి వివరాలు అధికారిక ప్రకటన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.



# అమ్మల చెంతనే చిన్నారులు

### కలెక్టరెట్ లో శిశు సంరక్షణ కేంద్రం

### చిన్నారుల తో ప్రారంభించిన కలెక్టర్, డీసీపీ

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య: చిన్నపిల్లలు ఉన్న మహిళలు ఆఫీసులకి వెళ్లాలంటే తమ పిల్లల్ని నెలకు వేల రూపాయలను ఖర్చు చేస్తూ డే కేర్ సెంటర్ లో వదిలి వెళ్లడం మనం చూస్తూనే ఉంటాం.అంతా ఖర్చు చేసిన కూడా అక్కడ తమ పిల్లలు ఎలా ఉన్నారో అని అమ్మ మనసు టెన్షన్ పడక తప్పదు.మరి కొంత మంది మహిళా ఉద్యోగులు తమ పిల్లలను అమ్మమ్మ, నానమ్మ దగ్గర వదిలి రావడం తప్పని పరిస్థితి.విధుల్లో నిమగ్నం అయినప్పటికీ పాపం ఆ తల్లి మనసు తమ చిన్నారి మీదకు లాగకుండా ఉండదు.అలాంటి తల్లుల బాధ ను తీర్చాలని వారు పని చేస్తున్న ఆఫీస్ లోనే తమ బిడ్డలను చూసుకునే వెసులుబాటు కల్పించాలన్న కలెక్టర్ ఆలోచన వల్ల కార్పొరేట్ స్థాయి లో ఉన్న ఈ అవకాశం ఇప్పుడు జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల్లో విధులు నిర్వహించే





మహిళా ఉద్యోగులకు కూడా లభించింది. 5 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలను మహిళా ఉద్యోగులు ఆఫీస్ కి వచ్చేటప్పుడు తమ తో పాటు తమ చిన్నారులని కూడా తీసుకవచ్చి వారిని సంరక్షించేందుకు కలెక్టరెట్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లోని జి4 లో శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిశు సంరక్షణ కేంద్రాన్ని బుధవారం డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. అనంతరం కేంద్రం లో చిన్నారులు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన అట వస్తువుల పరికరాల్లో చిన్నారులు సంతోషం గా ఆడటం చూసి కలెక్టర్, డీసీపీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ చిన్న పిల్లలు ఉన్న మహిళా ఉద్యోగులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు .పిల్లలు ఆడుకునే ఆట వస్తువులని ఎప్పటికప్పుడు పరిశుభ్రం గా ఉంచాలని, చిన్నారులను జాగ్రత్త గా చూసుకోవాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఆట వస్తువుల తో పాటు చిన్నారులు ఏదైనా నేర్చుకునేలా బొమ్మల పుస్తకాలు, పలకలు, పెన్సిల్స్, డ్రాయింగ్స్ వస్తువు లు మొదలైన వాటిని కూడా కేంద్రం లో అందుబాటులో పెట్టాలన్నారు. తమ పిల్లల కోసం ఇంతగా ఆలోచించి తాము పని చేసే చోట వద్దనే మా చిన్న పిల్లలు కూడా ఉండేలా వారి కోసం ఈ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ కి మహిళా ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు ఎలా ఉన్నారో అనే టెన్షన్ ఇక నుండి ఉండదని మహిళా ఉద్యోగులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమం లో ఇంచార్జి డి డబ్ల్యు ఓ కోదండరాములు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు గ్రామం మోడల్ సోలార్ విలేజ్‌గా ఎంపికైనది

**సోలార్ వ్యవస్థ ప్రోత్సాహంలో**
**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందంజ**
**సోలార్ పవర్ వ్యవస్థ గ్రామ అభివృద్ధికి,**
**పర్యావరణ రక్షణకు కీలక పాత్ర పోషిస్తుంది**
**ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



ఆత్మకూరు ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు గ్రామం మోడల్ సోలార్ విలేజ్ గా ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ మరియు డీసీసీ అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సోలార్ ప్యానెల్ను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సోలార్ వ్యవస్థను విస్తృతంగా ప్రోత్సహిస్తోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధి మరియు నెట్-జీరో దిశగా తీసుకెళ్లే వినూత్న కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్గా ఎంపిక చేయడం గర్వకారణమన్నారు.సోలార్ విద్యుత్ వినియోగం పెంపొందించి, విద్యుత్ ఖర్చులను తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందన్నారు.సోలార్ పవర్ వ్యవస్థ ద్వార విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి అని, నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందన్నారు.ప్రభుత్వ సబ్సిడీలు, దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనం పొందుతారని అన్నారు.అనంతరము ఆత్మకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల



గృహప్రవేశానికి హాజరైనారు.పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ముందుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ,డిసిసి అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డిని ని, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లను ఆత్మకూరు సర్పంచ్



పర్వతగిరి మహేశ్వరి రాజు శాలువాలతో సత్కరించారు .కార్యక్రమంలో ఆత్మకూరు మండల తహసిల్దార్ ఎన్. జగన్మోహన్ రెడ్డి ,ఎంపీడీవో ఎం .శ్రీనివాస్ రెడ్డి ,విద్యుత్ సిబ్బంది, ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్ ,ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి -రాజు, పరకాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి రాల వాసు, ప్రచార కార్యదర్శి అల్వాల రవి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ సేవా దళ్ నియోజకవర్గ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్, సమన్వయ సభ్యులు రేవూరి జలంధర్ రెడ్డి, ఆత్మకూరు వార్డు సభ్యులు మరియు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, భయ్యా ,నరేష్ గుండెబోయిన శ్యామ్, దొంక దువ్వ రాజయ్య, కార్యకర్తలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ను అభినందించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి



హనుమకొండ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ నియో జకవర్గ పరిధిలోని మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధిం చడంలో, చైర్మన్ స్థానాలు కైవసం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ను గురువారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తొర్రూరు మున్సిపాలిటీ విజయంలో కీలక పాత్ర పోషించినందుకు ఎంపీ కడియం కావ్యను ప్రశంసించారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి సైతం వేం నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నాగరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 19,: వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగ రా జు వారి కుటుంబంపై అనుచిత వాక్యాలు చేస్తే ఓరుకోమమని 14 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో ఆర్డినేటర్ అడుప మహేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు బిజెపిలో ఉండి ఇటీవల బిఆర్ఎస్ కు చేరుకున్న ఆరూరి రమేష్ మున్సిపల్ ఎన్నికలల్లో వర్ధన్నపేట లో కాంగ్రెస్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నిక కావడంతో బిఆర్ఎస్ కు ఓర్వలేని తనం అని అన్నారు వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే నాగరాజు పై అసత్య ఆరోపణ చేస్తే ఉరుకోమని గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో గెస్ట్ హౌస్ లు అక్రమ సంపాదనలు భూ దందాలు ఎవరు చేశారో ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఎమ్మెల్యే నాగరాజు కుటుంబంపై ఇంకోసారి మాటలు జారితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహించేది లేదని మహేష్ అన్నారు.

# టెన్త్ లో టాప్ ర్యాంక్ టార్గెట్

## విజయోస్తు 2.0 తో విజయం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య: పదవ తరగతి పరీక్షల సమర్థవంతమైన నిర్వహణ, ఉత్తమ ఫలితాల సాధన కోసం చేపట్టిన విజయోస్తు 2.0 కార్యక్రమం కింద ప్రత్యేక కార్యాచరణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పునాది స్థాయి అక్షరాస్యత – సంఖ్యాజ్ఞానం కార్యక్రమం పురోగతి, పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై అదనపు కలెక్టర్ , జిల్లా విద్యా శాఖ అధికారి పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మండల విద్యాధికారులు, క్లస్టర్ హెడ్ మాస్టర్లు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికా రులతో గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హల్ లో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవి జయోస్తు 2.0 లో భాగం గాజిల్లాలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే





ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పాఠశాల స్థాయిలో సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. ప్రీ ఫైనల్, మాక్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థులను స్థాయి వారీగా వర్గీకరించి బోధన నిర్వహించాలన్నారు.బలహీన, ప్రమాదంలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించాలని,ప్రతి ఉపాధ్యాయుడు కొంతమంది విద్యార్థులను దత్తత చేసుకొని వ్యక్తిగత పర్యవేక్షణ చేయాలన్నారు.ముఖ్య ప్రశ్నలు, మోడల్ పేపర్లు, బిట్ బ్యాంక్ ఆధారంగా ప్రతిరోజూ సాధన కల్పించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు రోజువారీ పురోగతిని సమీక్షించి రికార్డు నిర్వహించాలని తెలిపారు. పరీక్షల సమయంలో ఒక పరీక్షకు మరో పరీక్షకు మధ్య లభించే విరామ సమయాన్ని విద్యార్థుల అభ్యాసానికి ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. తదుపరి పరీక్షకు సంబంధించిన ముఖ్య అంశాల పునశ్చరణ నిర్వహించాలని,సందేహ నివృత్తి సెషన్లు ఏర్పాటు చేయాలన్నారు .బిట్ పేపర్లు, ముఖ్య ప్రశ్నలపై విద్యార్థులు సాధన చేయాలని ,విద్యార్థుల్లో పరీక్ష భయం తొలగించేలా కౌన్సెలింగ్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రాథమిక స్థాయిలో ప్రతి విద్యార్థి చదవడం, అర్థం చేసుకోవడం, గణిత సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెంపొందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాక్ టెస్ట్



ఆధారంగా విద్యార్థులను వర్గీకరించి బోధన చేయాలని,ఐటమ్ బ్యాంక్ సిద్ధం చేసి తరగతి గదిలో సాధన పెంచాలన్నారు. ప్రతిరోజు రీడింగ్ పీరియడ్ నిర్వహించి ఇంగ్లీష్ పఠన నైపుణ్యాలు పెంచాలని,గణితంలో సంఖ్యా భావన, నాలుగు ప్రాథమిక గణిత క్రియలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు . తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఇంటి వద్ద కూడా సాధన కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అధికారుల బాధ్యతలు , సంబంధిత అధికారులు పాఠశాలలను తరచూ సందర్శించి అకడమిక్ మానిటరింగ్ నిర్వహించాలన్నారు. వెనుకబడిన ప్రాంతాల పాఠశాలలకు ప్రత్యేక మార్గదర్శకత్వం ఇవ్వాలని,హాజరు శాతం పెంపు, విద్యార్థుల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. విజయోస్తు 2.0 కార్యక్రమం ద్వారా జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో గరిష్ట ఉత్తీర్ణత సాధించడం, ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమంలో గుణాత్మక అభ్యాస ప్రమాణాలు పెంపొందించడం లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశం లో ఏ ఎం ఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఆయన మాట్లాడారు.వ్యవసాయ యాంత్రీకరణ, భూసార పరీక్షలు, జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్, రైతు నేస్తం, డిజిటల్ వ్యవసాయ మిషన్, కేంద్ర ప్రభుత్వ పథకాలకు రైతుల నమోదు, సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్, పిఎం కిసాన్, ఎరువుల విక్రయాల యాప్పై అవగాహన, రైతు బీమా తదితర అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి రైతుకు నూరు శాతం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్న, చిట్టచివరి రైతులు సంక్షేమ పథకాల నుండి దూరం కాకుండా గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా కార్మిక వ్యయాలను తగ్గించి దిగుబడులను పెంచే దిశగా రైతులను ప్రోత్సహించాలని, భూసార పరీక్షల





ద్వారా సరైన ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్ కింద పంటల ఉత్పాదకత పెంపు చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.డిజిటల్ వ్యవసాయ మిషన్, పిఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలలో అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తిచేయాలని, నమోదు ప్రక్రియ తక్కువగా ఉందని వారంలో పూర్తి చేయాలని స్పష్టంచేశారు. నమోదు చేసిన రైతులకు రైతు బీమా పథకం ద్వారా ఆర్థిక భద్రత కల్పించాలని తెలిపారు.సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్ కింద రసాయన రహిత సాగును ప్రోత్సహించాలని, యూరియా కోసం యాప్ ద్వారా నమోదుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నానో యూరియా వినియోగంపై కూడా రైతులకు మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు.ఎరువుల నాణ్యత నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వ్యవసాయ రంగం జిల్లా ఆర్థికాభివృద్ధికి కీలకమని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పాల్, రమేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర

### శోభయాత్ర ప్రారంభించిన సీఐ సత్యనారాయణ రెడ్డి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్: జనగామ జిల్లా కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి వేడుకలు పురస్క రిం చుకొని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐ సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి స్థానిక రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ వరకు డీజే చెప్పులతో టపాసులు కాలుస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ గా బయలుదేరి అంగరంగ వైభవంగా కనుల పండుగగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ సేవలు కొనియాడుతూ ధర్మానికి ప్రతిరూపంగా నిలిచాడు. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి ఊచ కోత కోసి వెన్నులో వణుకు పుట్టించిన ఘనత మన శివాజీ ది. భారతదేశం వైపు చూడాలంటే



వెనుకాడేవారు. హిం దు వు లందర్నీ ఐక్యం చేసిన వీరుడు. ప్రతి ఒక్క యువకుడు చత్రపతి శివాజీ ని స్ఫూర్తిగా తీసుకొని ధర్మం వైపు నడవాలని సూచించారు.

# 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణశాతం పెంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారంజిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంఈవోలు, హెడ్ మాస్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డాక్టర్ సత్య శారద , జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు పాల్గొని 10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఫలితాల మెరుగుదల కు పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కచ్చితంగా



అమలు చేయాలని సంబంధిత హెడ్ మాస్టర్లను ఆదేశించారు.ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి,లేనిచో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి ని ఆదేశించారు. ఎఫ్ ఆర్ ఎస్ తప్పని సరి అన్నారు. ఫేస్ రికగ్నైజ్డ్ సిస్టమ్ రోజువారీగా నివేదికలు స్క్రూటినీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమయం అత్యంత కీలకమైన దని, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని



సబ్జెక్ట్ వారిగా ప్రత్యేక క్లాసులు నిర్వహించి ఈ విద్యా సంవత్సరం ఉత్తీర్ణత పెంచుటకు ప్రతి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాలు కృషి చేయాలి జిల్లా కలెక్టర్ సూచించారు. ఎస్.ఏ-1, ఎస్.ఏ-2 పరీక్షల్లో విద్యార్థుల ప్రజ్ఞను విశ్లేషించి, సబ్జెక్ట్ వారీగా వచ్చిన మార్కుల ఆధారంగా తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థులు విద్య పట్ల ఆసక్తి కలిగేలా బోధన అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు మాత్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి 288 ఉన్నాయని, వీటిలో 9,492 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్ష రాయనున్నారు అని వారు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పదవ తరగతి పరీక్షల సమయం అత్యంత కీలకమని, ప్రణాళికల అమలు, పర్యవేక్షణ చర్యలు కచ్చితంగా తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి గారే కృష్ణమూర్తి, జిల్లా అకాడమిక్ మానిటింగ్ ఆఫీసర్ యు సృజన్ తేజ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ అరుణ ,జి సి డి ఓ ఫ్లోరెన్స్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ కే



శ్రీనివాస్ , విజయ్ కుమార్ , వేణుగోపాల్ , మండల విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### పిఎం శ్రీ స్కూల్ సమీక్ష

జిల్లాలో 16 పీఎం శ్రీ స్కూల్స్ ఉండగా అందులోని పిల్లల సౌకర్యం స్పోర్ట్స్ తదితర అవసరాలకు ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ను ప్రణాళికబద్ధంగా ఖర్చు చేసి స్కూల్స్ ను ఆధునీకరించే విధంగా ఆకర్షణీయంగా ప్రభుత్వ పాఠశాలలు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్లను ఆదేశించారు. పిఎం శ్రీ స్కూల్స్ ఆధునికీకరణలో భాగంగా ఇంజనీరింగ్ వర్క్ పెండింగ్ ఉన్నట్లయితే ఉన్న నిధులను ఖర్చు చేసి పనులు పూర్తి చేయాలని టి డబ్ల్యూ ఈ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరుణ్ కుమార్ ను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, డిఎస్డివో భాగ్యలక్ష్మి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ అధికారి ఇజ్జగిరి తో పాటు పీఎం శ్రీ స్కూల్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

# బ్రాండింగ్,మార్కెటింగ్, సేల్స్ పెరగాలి

### ఇక్కత్ కళాకారుల జీవనోపాధి మెరుగు పడాలి

### ఎల్లంల కి గుర్తింపు రావాలి

### జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య : ఇక్కత్ చేనేత కళాకారుల జీవనోపాధి మెరుగుపరచడానికి జిల్లా యంత్రంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు యునైటెడ్ వే హైదరాబాద్, పెర్నోడ్ రిచార్డ్ ఇండియా ఫౌండేషన్ లు కలిసి చేనేత మహిళా ప్రావిణ్య త శిక్షణ కార్యక్రమాన్ని ఎల్లంల లోని వివర్స్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిది గా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ జనగామలో కూడా ఇక్కత్ మార్కెటింగ్ పెరగాలన్నారు .మహిళ లు కొత్త విషయాలను నేర్చుకోవడం లో ఆసక్తి చూపుతారన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ కి తగ్గట్టు గా కొత్త కొత్త డిజైన్ లను నేర్చుకోని వ్యాపార రంగం లో రాణించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా చేనేత కళాకారులకు రుణాలను మంజూరు చేస్తామని సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగాన్ని విస్తరించుకోవాలన్నారు. బ్రాండింగ్, మార్కెటింగ్, సేల్స్ మొదలగు అంశాల్లో మార్పులు రావాలని తెలిపారు. మిగతా వారికి స్ఫూర్తి కలిగేలా ఈ గ్రామ మహిళ చేనేత కళాకారులూ చేనేత రంగం లో అభివృద్ధి చెందాలన్నారు. మనకు ఉన్న కళలతో మన ఊరి లోనే



వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలన్న టెక్నిక్స్ తెలుసుకుంటే ఉపాధి కోసం ఎక్కడికో వెళ్లి కష్ట పడాలిసిన అవసరం రాదని తెలిపారు.కార్యక్రమంలో 50 మంది ప్రీ-లూమ్, 40 మంది లూమ్, 20 మంది నేచురల్ డైయింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు, 77 మంది వృద్ధులు, ప్రత్యేక సామర్థ్య ధారులకు మోధా పెడల్ లిఫ్టింగ్ మెషిన్లు పంపిణీ చేశారు. 500 మంది చేనేత కళాకారులకు కంటి స్క్రీనింగ్ చేసి 400 మందికి కళ్లద్దాలని కలెక్టర్ అంద జేశారు. సమావేశంలో పద్మశ్రీ చింతకింది మల్లేశం, యుడబ్ల్యుహెచ్ సీఈఓ రేఖా శ్రీనివాసన్, రిటైర్డ్ బ్రిగేడియర్ గణేశం పల్లె, డిజైనర్ కొండా కవితా రెడ్డి, పీఆర్ఐఎఫ్ నుంచి స్మృతి పటార్, లోవిష్ మల్హోత్రా, సొసైటీ ప్రెసిడెంట్ బిర్రు వెంకటేశం, శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.








## మిర్చి నాణ్యతపై రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: మిర్చి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఎనుమాముల మార్కెట్ యార్డ్ లో మిర్చి రాబడులు, నాణ్యత, ధరల పరిస్థితిపై సమీక్ష నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రావు , జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ , మార్కెట్ కమిటీ కార్యదర్శి ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , వేద ప్రకాష్, వెల్ది సాంబయ్య, మార్కెట్ కార్యదర్శి మల్లేశం తో సమావేశమయ్యారు.ప్రస్తుతం మార్కెట్లో మంచి ధరలు నమోదవుతున్నప్పటికీ, తేమతో కూడిన మిర్చి తీసుకురావడం వల్ల రంగు మారి నాణ్యత తగ్గుతోందని పేర్కొన్నారు. దీంతో ఇతర రాష్ట్రాలు, విదేశీ వ్యాపారులు కొనుగోలుకు నిరాసక్తత చూపుతున్నారని తెలిపారు. రైతులు సరైన ధర కోల్పోకుండా నాణ్యతపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మిర్చి సంచుల బరువు 49 కిలోలకు మించకుండా తీసుకురావాలని, అలా చేస్తే ఎగుమతి, కోల్ స్టోరేజ్ సౌకర్యాలు లభిస్తాయని వివరించారు. గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులకు సూచనలు చేసిన కలెక్టర్మార్కెట్కు సరుకు తరలించే ముందు ఇతర మార్కెట్లలో ధరలు తెలుసుకోవాలని, తేమ, చెత్త లేకుండా శుభ్రంగా ఆరబెట్టిన మిర్చినే అమ్మకానికి తీసుకురావాలన్నారు. రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఎననుమాముల మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మరుగుదొడ్ల నిర్మాణంలో భారీ అవినీతి

**30 లక్షల పైనే అవినీతి జరిగినట్లు అంచనా**

**అవినీతి చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తారా ?**

**అవినీతి చేసిన సొమ్మును రికవరి చేసి లబ్ధిదారుల ఖాతాలో వేస్తారా ?**




కమలాపూర్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ గ్రామ పంచాయతీ మరుగుదొడ్ల నిర్మాణంలో భారీ అవినీతి బాగోతం బయటపడింది. కమలాపూర్ గ్రామానికి చెందిన పుల్ల అన్వేష్ అనే యువకుడు 2024 లో మరుగుదొడ్ల నిర్మాణం విషయంలో అవినీతి జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కి పిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన కమిషనర్ హనుమకొండ డిఆర్డిఎ పిడి కి మరుగుదొడ్ల నిర్మాణ విషయంలో సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించడంతో డి.ఆర్డి.ఎ పి.డి 8 మంది అధికారుల బృందం ను విచారణ కు పంపించారు. ఈ బృందం మూడు రోజుల పాటు కమలాపూర్ గ్రామం లోని ఇంటింటికి వెళ్ళి పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేశారు. 541 లబ్ధిదారులకు గాను 286 మంది ఖాతాలో డబ్బులు జమ చేయగా,167 మంది లబ్ధిదారుల డబ్బులను 20 లక్షల 4 వేల రూపాయలతో పాటు మరో 98 మందికి సంబంధించి ఎటువంటి బ్యాంకు స్టేట్మెంట్ వివరాలు రికార్డు లలో పొందుపరుచకుండా దాదాపు పది లక్ష 8 వేల రూపాయలు అవినీతి జరిగినట్లు విచారణలో బయటపడింది. గ్రామాల్లో ఏ ఇల్లు కూడా మరుగుదొడ్డి లేకుండా ఉండొద్దు అని ప్రభుత్వాలు 12000 వేల రూపాయలు వారికి ఆసరాగా అందిస్తే అందులోనూ అవినీతికి పాల్పడటాన్ని చూసి అధికారులు సైతం నోరెల్లబెట్టారు. బాధ్యులపై అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది చూడాలి మరి.



సమాచార హక్కు చట్టం ద్వారా అధికారులను సమాచారం కోరితే పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వకపోవడం తో 2024 లో పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కు నేరుగా వెళ్లి పిర్యాదు చేయడంతోనే ఈ బాగోతం బయటపడింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, డబ్బులు రికవరి చేసి లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని అధికారులను కోరుతున్నాం. ఇలాంటి అవినీతి మరొకసారి పునరావృత్తం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. ప్రతి గ్రామంలో ఇలానే అవినీతి జరుగుతూనే ఉంటుంది. ప్రతి యువకుడు ముందుకు వచ్చి ప్రజా ధనాన్ని కాపాడాల్సిన బాధ్యత మన పై ఉందని,ప్రతి గ్రామంలోని యువకులు అవినీతిపరుల భారతం పట్టేందుకు ఎందుకు రావాలి పుల్ల అన్వేష్.



## బిషప్ గా ఆర్డినేషన్ తీసుకున్న పాస్టర్ డేవిడ్ రాజ్



తొర్రూర్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ దైవజనులు ధర్మారపు డేవిడ్ రాజ్) బిషప్ గా ఆర్డినేషన్ తీసుకున్నారు విజయవాడ గుణదల లో జరిగిన బిషప్స్ ఆర్డినేషన్ ప్రోగ్రాం ఆర్చ్ బిషప్ విక్రమ్ పాల్ అందజేశారు ఇంటర్నేషనల్ యాంగిల్ కన్ కమ్యూనియన్ ద్వారా జారీ చేయబడ్డ విలువైన గుర్తింపు సర్టిఫికెట్లను మరియు ఆగాపే డయాసిస్ ద్వారా గుర్తింపు కలిగిన సర్టిఫికెట్లను దైవజనులకు అందించడం జరిగినది ఈ యొక్క అభిషేక కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా మోస్ట్ రెవరెండ్ డాక్టర్ ప్రియనాద్ మరియు ఆర్చి బిషప్ విక్రమ్ పాల్ మరియు హైదరాబాదులో ప్రముఖ బిషప్ లు అయినా బిషప్ వినోద్ కుమార్ బిషప్ వీరాజీ పంట ఇశ్రాయేలు బిషప్ పాలంగి జోసఫ్ మరియు విజయవాడ పట్టణానికి చెందిన సాల్వేషన్ ఆర్మీకి చెందిన మేజర్ సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇటుక బట్టీల దందా



తొర్రూర్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ డివిజన్ పరిధిలో వెలికట్ట గ్రామ సమీపంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పక్కన అక్రమ ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. గత 20 ఏళ్లుగా ఇదే తంతు కొనసాగుతుంది. అధికారులు మాత్రం సూచి చూడనట్టు వ్యవహరించడంతో ఈ అక్రమ ఇటుక దందా మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగడం విశేషం.

**వెలికట్ట గ్రామ సమీపాన ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పక్కన**

**పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారులు**

**ఒక ట్రిప్పు ట్రాక్టర్ ఇటుక కు సుమారు రూ.20,000 పైచిలుకు అమ్మకాలు**

**ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న ఇందిరమ్మ ఇండ్ల బాధితులు**

### ఇటుక బట్టి నిర్వహనకు ఉండవలసిన నిబంధనలు


ఇటుక బట్టి నిర్వహించాలంటే, గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండాలి, రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండాలి, నిర్వహించే వ్యవసాయ భూమిని కమర్షియల్ భూమిగా మార్చి అగ్రిమెంట్ ను కలిగి ఉండాలి, వాటర్ కరెంటు పర్యావరణ, కల్ప రవాణాకు ఫారెస్ట్, అధికారులచే అనుమతులు, బర్నింగ్ పర్మిషన్ లాంటి అనుమతులకు, మట్టి తరలింపుకు మైనింగ్ , రెవిన్యూ అధికారుల చేత అనుమతులు ఉండాలి.

### నిబంధనలకు నీళ్లు

ఎలాంటి నిబంధన లేకుండా గత కొన్ని ఏళ్లుగా తొర్రూరు మండలం వెలికట్ట గ్రామ సమీపాన, 6 అక్రమ ఇటుక బట్టి లు, ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పక్కన, ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. అధికారులు మాత్రం మామూళ్ళ మత్తులో ఉండి వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, నిర్వాహకులు మాత్రం అక్రమంగా ఇటుక రవాణా చేస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు.

### పొగ మూలంగా గ్రామీణులకు వాటిల్లే ప్రమాదాలు


ఇటుక బట్టి పొగల మూలంగా గ్రామీణ ప్రాంత ప్రజలు లంగ్ ఇన్ఫెక్షన్స్



బారినపడి వేలాది రూపాయలు ఖర్చు చేసుకున్న సందర్భాలు అనేకంగా ఉన్నాయని స్థానికులు చెప్పుకొస్తున్నారు, అదేవిధంగా మెయిన్ జాతీయ రహదారి పై ప్రయాణిస్తున్న వాహనాలు వీటి పొగల మూలంగా ఎదురొచ్చే వాహనాలు కనిపించక అనేక ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ఇక్కడ అక్రమ ఇటుక దందా కొనసాగిస్తున్న కూడా ఇటు రెవిన్య అధికారులు గానీ అటు మైనింగ్ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో, స్థానిక ప్రజలు నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ మంజూరు చేయడంతో ఈ ఇటుకబట్టి అక్రమార్కులు ఒక ట్రాక్టర్ ఇటుక కావాలంటే20,000వేల పైచిలుకు అమ్మకాలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూడడం చర్చనీ అంశంగా మారింది. దీనంతటికి అధికారుల అండదండలే కారణమా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తొర్రూర్ మండల పరిధిలో వెలికట్ట గ్రామ సమీపంలో అక్రమంగా ఇటుక బట్టీలు



నిర్వహిస్తున్న భట్టి నిర్వాహకులు అధికారులకు మామూళ్లు ఇవ్వడమే దీనికి కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి, కానీ స్థానిక ప్రజలు మాత్రం ఇది నిజమే అంటున్నారు. దీని మూలంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్దిదారులకు మాత్రం మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు' చందంగా మారింది. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక బృహత్తరమైన కార్యక్రమంగా చేపడుతుంటే, మరోవైపు అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఆకాంక్షకు చిల్లులు పడే విధంగా వ్యవహరించడం హాస్యాస్పదంగా మారింది. ప్రభుత్వ పథకాలను బాధ్యతగా ముందుకు నడపాల్సిన మండల అధికారులే ధరల నియంత్రణపై మౌనం వహించడం ప్రశ్నార్థకంగా మారింది. కానీ అధికారుల తీరు మాత్రం కంచ చేను మేస్తే కాపు ఎవరన్న చందంగా ఉండడం మూలంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టేవాళ్లు అప్పుల పాలు కావలసిన దుస్థితి కొనసాగుతుంది. అదేవిధంగా, ఇందిరమ్మ ఇండ్లను ఆసరాగా చేసుకుని, ప్రభుత్వ అధికారులతో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, వారి ఇష్టానుసారంగా నూతన బట్టి నిర్మాణానికి, పూనుకుంటున్నారు. అదేవిధంగా ఎవరైనా ప్రశ్నిస్తే, ఏం చేసుకుంటారు చేసుకోండి అంటూ బట్టి యజమానులు పలుకుతున్నారు. వీరి మాటల వెనుక మర్మం చూస్తుంటే అధికారుల యొక్క, అవినీతి నిలువెత్తు నిదర్శనంగా ఉండడం సోచనీయం. . కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై స్పందించి అక్రమ ఇటుక దందా నిర్వహిస్తున్న నిర్వాహకులపై దందాకు కొమ్ముకాస్తున్న అధికారుల పై తగు చర్యలు తీసుకొని అనుమతులు లేని అక్రమ ఇటుక బట్టీలను సీజ్ చేసి వీరి భారి నుండి గ్రామీణ ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.



# కేసీఆర్ ను జాతిపితగా చెప్పుకోవడం సిగ్గుచేటు



**దేశానికి రాష్ట్రానికి జాతిపిత ఒక్కరే ఉన్నారు ఆయనే మహాత్మా గాంధీ**

**అధికారం పోయినా కల్వకుంట్ల కుటుంబానికి అహంకారం తగ్గలేదు**

**కల్వకుంట్ల కుటుంబంలోని ప్రతీ ఒక్కరూ కేసులలో ఇరుక్కున్నారు**

**ఇంకా ఎన్ని రోజులు తెలంగాణ సెంటిమెంట్ తో రాజకీయాలు చేస్తారు**

**నూతన సర్పంచులు, కౌన్సిలర్లు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి19,మేజర్ న్యూస్ (సూర్య):అధికారం కోల్పోయిన కల్వకుంట్ల కుటుంబానికి అహంకారం తగ్గలేదని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ డిబిజన్ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 28మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 28లక్షల 03వేల 248రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అధికారం వాళ్ళ జన్మ హక్కుగా, కల్వకుంట్ల కుటుంబ హక్కుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా విపరీతమైన ధోరణితో నీచమైన విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సభ్యత సంస్కారం లేకుండా స్థాయిని మరిచి విమర్శలు చేయడం మంచిది కాదని అందుకే ప్రజలు ఓటు రూపంలో తిప్పికొట్టారని అన్నారు. ప్రజలు వాళ్ళ మాటలను పట్టించుకోవడం లేదు అనడానికి మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని వెల్లడించారు. కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలకు ప్రజలు బిఆర్ఎస్ కు ఓటు వేయడానికి సిద్ధంగా లేరని వ్యాఖ్యనించారు. మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రాలేదని ఏద్దేవా చేశారు. కేసీఆర్ ను తెలంగాణ జాతిపిత అనడానికి బిఆర్ఎస్ నాయకులకు సిగ్గు ఉండాలని అన్నారు. తెలంగాణకు ఎం చేశాడని జాతిపిత అంటున్నారని ప్రశ్నించారు. దేశానికైనా, రాష్ట్రానికైనా ఉన్నది ఒకరే జాతిపిత ఆయనే మహాత్మా గాంధీ అని తెలిపారు. కేసీఆర్ ఒక్కడి వల్లే తెలంగాణ రాలేదని ఎంతో మంది ప్రజలు, విద్యార్థులు, యువకులు, మేధావుల ఉద్యమ ఫలితం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అవినీతి, అక్రమాలకు పాల్పడి వందల ఎకరాల భూములు, వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్నారని ఆరోపించారు. 2014కు ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇన్ని ఆస్తులు మీరు కష్టపడి చెమటోడ్చి సంపాదించారా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం వాళ్ళ అయ్యా సొత్తులా మాట్లాడుతున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలోని ప్రతీ ఒక్కరూ కేసులలో ఇరుక్కున్నారని వాళ్ళు కేసులలో ఇరుక్కుంటే తెలంగాణనే అవమానిస్తున్నారని మాట్లాడుతున్నారని అన్నారు. ఇంకా ఎన్ని రోజులు తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకొని రాజకీయాలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో, మున్సిపల్ ఎన్నికలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 50శాతానికి పైగా ఓట్లు సాధించి, 70శాతానికి పైగా స్థానాలలో విజయం సాధించామని తెలిపారు. ప్రజలలో కాంగ్రెస్ పార్టీపైన, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పైన నమ్మకం ఏంటో ఈ గెలుపుతో రుజువు అయిందని తెలిపారు. ప్రజలు అందించిన ఈ గెలుపుతో మా బాధ్యత పెరిగిందని అన్నారు. అవినీతి రహిత పాలనా పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వచ్చే రెండు ఏళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల నుండి రూపాయి ఆశించకుండా పని చేయాలని అన్నారు. మనందరం కలిసి అవినీతిరహిత, అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్,వైస్ చైర్మన్ నీల రాజమ్మగట్టయ్య, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ ఆర్ఐలు శ్రీకాంత్, సతీష్, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## రామన్నగూడెం, ముల్లకట్ట పుష్కర ఘాటును పరిశీలించిన అధికారులు

ఏటూరునాగారం. ఫిబ్రవరి 19. మేజర్ న్యూస్ సూర్య : 2027 పుష్కరాలు సందర్భంగా రామన్నగూడెం ముల్లకట్ట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేసి పుణ్యం స్నానాలు ఆచరించే విధంగా తగిన ఏర్పాటు చేసినందుకు పరిశీలించినట్లు ఆర్డిఓ వెంకటేష్ తెలిపారు, గోదావరి వరద నీరు మరింత లోతుగా ఉంటే వాటిని ఇసుక బస్తాలతో పూడ్చివేయాలన్నారు మెట్లు మరింత వెడల్పు చేసి భక్తులకు సౌకర్యంగా ఉండేవిధంగా చూడాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. గోదావరిలో వరద నీరు ఎక్కడ ఎక్కువుంటుందో అక్కడ దాట్లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. పుణ్యస్థలాలకు వచ్చే భక్తులు ఆర్టీసీ మరియు ప్రైవేటు వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాట్లపై స్థానిక ప్రజలతో చర్చించారు, దానికి సీఐ శ్రీనివాస్ పార్కింగ్ విషయంలో పలు సూచనలు చేశారు.

## నేషనల్ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ

**ఉన్నత విద్య కళాశాల జాయింట్ డైరెక్టర్లను కలిసిన డాక్టర్ బి రాములు ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల**



తొర్రూర్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): నేషనల్ సెమినార్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. 2026,ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూర్ నందు మార్చి 13 2026న కామర్స్ డిపార్ట్మెంట్ వారిచే నిర్వహించబోవు జాతీయ సదస్సుకు ఉన్నత విద్య కళాశాల జాయిన్ డైరెక్టర్స్ రాజేందర్ సింగ్ మరియు బాల భాస్కర రావు నేషనల్ సెమినార్ పోస్టర్ని ఆవిష్కరిస్తూ అనుమతించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి జిడిసి తొర్రూర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాములు నేషనల్ సెమినార్ డైరెక్టర్ డాక్టర్ జి సుజాత నేషనల్ సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆర్ సునీల్ మరియు డాక్టర్ బి కృష్ణవేణి కల్చరల్ కమిటీ కన్వీనర్ హాజరైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాములు గారు పోస్టర్ ఆవిష్కరణ అనుమతించి నేషనల్ సెమినార్ను జరుపుకొనుటకు అంగీకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కబడ్డీలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనా సర్వాయిపేట క్రీడా కారిణిలు

## ఆర్థిక సహాయం అందించిన సర్వాయిపేట సర్పంచ్

పలిమెల ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన పెద్ది భవాని, గావిడి సషిత, సోమనపల్లి సురేంద్ర వీరు సీఎం కప్ పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రతిభను






కనబరిచారు.తెలంగాణా ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ పోటిల్లో భాగంగా వారి ప్రతిభను మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో 75 కేజీ కంటే తక్కువ బరువులో కబడ్డీలో ప్రతిభను కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో నారాయణ్ పేట్ లో ఈ నెల 20 నుండి 23 వరకు జరిగే కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు.మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో వారిని ప్రోత్సహించిన పీఈటీ లకు అధికారులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారికి ఆర్థిక సహాయం అందించిన సర్వాయిపేట గ్రామ సర్పంచ్ లంగారి రాజు ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారిణిలు



మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గెలిస్తే తమకు ఇంకా పై స్థాయిలో ఆడే అవకాశం ఉందన్నారు. సీఎం కప్ పోటీలు గ్రామీణ ప్రతిభను ప్రపంచ స్థాయికి తీసుకుపోయే గొప్ప అవకాశం వచ్చిందని అన్నారు బాగా ఆడి, తమ గ్రామానికి, అధికారులకు, నాయకులకు మంచిపేరు తీసుకొస్తామని అన్నారు. సర్వాయి పేట గ్రామ సర్పంచ్ లంగారి రాజు మాట్లాడుతూ మన గ్రామం నుండి ఉన్నత స్థాయికి ఎదిగే ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ,సహకారాన్ని అందిస్తానని మీరు తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచిపేరు తీసుకు రావాలని, గ్రామంలో వీరిని యువత ఆదర్శంగా తీసుకుని వివిధ క్రీడలలో, చదువులో రాణించాలని అన్నారు.ప్రస్తుతం ఎంపికైన క్రీడాకార్లు డిగ్రీ చదువు తున్నారని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. వెన్నంటి ప్రోత్సహించిన పలిమేల మండల ఇంచార్జి పిఈటి కలుగూరి శేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఇందిరా మహిళా డెయిరీ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల ఇందిరా మహిళా డెయిరీ పనుల పురోగతిపై డీఆర్డీఏ, సహకార శాఖల అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష



హనుమకొండ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: పరకాల ఇందిరా మహిళా డెయిరీ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు మరింత వేగవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల ఇందిరా మహిళా డెయిరీ పనుల పురోగతిపై డీఆర్డీఏ, సహకార శాఖల అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించిన పనుల పురోగతి, మహిళా సమాఖ్యకు ప్రభుత్వపరంగా అందించే సహాయ సహకారాలు, తదితర అంశాలపై



డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి లు కలెక్టర్, ఎమ్మెల్యేకు వివరించారు. సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు ఎలాంటి చర్యలు చేపట్టామో వాటి గురించిన సమగ్ర వివరాలు సిద్ధం చేయాలని డీఆర్డీవో మేన శ్రీను కు తెలియజేశారు. డెయిరీ కి సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. 25వేల లీటర్ల కెపాసిటి కలిగిన ప్రాసెసింగ్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసే విధంగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో డెయిరీ అభివృద్ధి పనుల పురోగతిలో అధికారులు వేగం పెంచాలన్నారు. అందులో భాగంగా నడికూడలో ఏర్పాటు చేస్తున్న బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ నిర్మాణ పనులు వేగవంతంగా మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. దామెర రోడ్డు నుండి డెయిరీ ప్లాంట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని పీఆర్ ఈఈ ఆత్మారామ్ ను ఆదేశించారు. రోడ్డు పనులను త్వరగా మొదలుపెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బీఎంసీయూల ఏర్పాటుకు కావాల్సిన మిషనరీ, క్యాన్లు, వెహికల్ హైరింగ్ కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో అదనపు డీఆర్డీవో వెంకటేశ్వర్లు, డీపీఎం సరిత, ఏపీఎం దివాకర్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపు, సౌకర్యాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపుతో పాటు పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 8 పాఠశాలలు పీఎం శ్రీ పథకానికి ఎంపికైనట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పీఎం శ్రీ పథకం ద్వారా ఎంపికైన పాఠశాలలకు ఆధునిక సదుపాయాలు కల్పిస్తూ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు.పీఎం శ్రీ పాఠశాలల ద్వారా విద్యా ప్రమాణాలను మరింతగా అభివృద్ధి చేయాలని సూచిస్తూ, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు విద్యార్థులకు సైన్స్, రీసెర్చ్ రంగాల్లో శిక్షణ, క్షేత్ర పర్యటనలు, ఇండస్ట్రియల్ విజిట్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే క్రీడా సామగ్రి, బోధనా సామగ్రి, విద్యార్థులకు ఐడీ కార్డులు, బాలికలకు శానిటరీ న్యాప్కిన్స్, వృత్తి విద్యా పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.చైల్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ చర్యలు కచ్చితంగా అమలు చేయడంతో పాటు విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ (కరాటే) శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెలాఖరులోగా అవసరమైన సామగ్రి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు ఆధారిత హాజరు 100 శాతం నమోదు అయ్యేలా జిల్లా విద్యాశాఖ అధికారి నుండి మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంబాల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు



కేసముద్రం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, ఇంటికన్నె గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు అంబాల బిక్షపతి సతీమణి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు గురువారం అంబాల బిక్షపతిని, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు మృతురాలు లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో వెంకటగిరి సర్పంచ్ పవన్, మాజీ సర్పంచ్ గాండ్ల వెంకన్న ,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, భర్త అంబాల బిక్షపతి, కుమారులు అంబాల భాస్కర్, మురళీ, కిరణ్ తదితరులు ఉన్నారు.

# భృణ హత్యలను నివారించాలి

### లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు

### వైద్య ఆరోగ్య- స్త్రీ శిశు సంక్షేమ శాఖలపై సమీక్ష సమావేశంలో

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 19మేజర్ న్యూస్): భృణ హత్యలను నివారించేందుకు ప్రతి ఒక్కరు సహరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖల పై ప్రోగ్రాం అధికారులు, మండల వైద్యాధికారులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు మరణాలను తగ్గించాలని, భృణ హత్యలను నివారించాలని, క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహించాలని, లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవుని,పై విషయాల పై క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అన్ని శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు ప్రచారం నిర్వహించాలని సూచించారు.అంతేకాకుండా ఆడపిల్లలను సంరక్షించాలని, ప్రస్తుత ఆధునిక వైద్యశాస్త్రంలో సాధించిన ప్రగతి వలన గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిని పరీక్షించేందుకు అనేక ఆధునిక వైద్య పరికరాలు సౌకర్యాలు, ప్రక్రియలు పరీక్షలు చౌకగా అందుబాటులో ఉన్నందున సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి దుర్వినియోగం చేస్తున్నారని, దీనిని అరికట్టేందుకు, ప్రభుత్వం (నియంత్రణ మరియు దురుపయోగం నివా రణ చట్టం) 1994 పిసిపిఎన్డిటి, ప్రవేశపెట్టి క్షేత్రస్థాయిలో నిఘ,తఖీలు నిర్వహించి పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడి,ఆశ కార్యకర్తలు,సిడిపిఓలు,మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో కలిసి పనిచేసి ఈ చట్టంలో పక్కాగా అమలు చేయాలని



సూచించారు.అందుకు పోలీస్ యంత్రాంగం సహాయం తీసుకోవాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారంతో పాటు చిన్న పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్య బోధనలు అందించాలని, స్త్రీ,శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పక్కాగా క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ తనిఖీ చేయాలని ఆదేశించారు.అంతేకాకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఆడపిల్లలను సంరక్షించాలని,భృణ హత్యలకు అస్సలే పాల్పడవద్దని,పుట్టే శిశువు ఆడ,మగ అయినా స్వీకరించాలని అన్నారు.దినికొసం స్వచ్ఛంద సంస్థలు, జిల్లా స్థాయి కమిటీలు, వైద్య ఆరోగ్యశాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పని చేస్తూ ఉండాలని ఆదేశించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి పక్కాగా ఈ చట్టంపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని,ప్రతి మాసంలో క్రమం తప్పకుండా ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేయాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న హాస్పిటల్స్ ను గుర్తించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సంక్షేమ శాఖ అధికారిని సబిత, సిడబ్ల్యూసి చైర్పర్సన్ నాగవాణి,వివిధ మండలాల వైద్య అధికారులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.





# చత్రపతి శివాజీ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి



**చత్రపతి శివాజీ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**మండలంలో ఘనంగా 369 శివాజీ జయంతి వేడుకలు**

కాటారం, ఫిబ్రవరి 19, మేజర్ సూర్య న్యూస్:చత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధిలో తనదైన పాత్రను పోషించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో బైకు ర్యాలీ నిర్వహించి, భక్త ఆంజనేయస్వామి దేవస్థాన ఆవరణలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముద్దర్స్ బాల రామకృష్ణ, శివరాం, కాగితపు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ చూపిన ధైర్యసాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.వర్ణ వ్యవస్థను ప్రశ్నించిన ప్రజా పాలకుడు శివాజీ మహారాజ్ అని తెలిపారు. శివాజీ మహారాజ్ చరిత్ర, ధైర్యసాహసాలు, దేశభక్తి కోసం చేసిన సేవలను కొనియాడారు. నేటి





సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు శివాజీ మహారాజ్ వంటి ధైర్యం, దేశభక్తి, దైవభక్తి గురించి తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 100మంది విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చల్ల నారాయణరెడ్డి, డాక్టర్ రఫీ, ఉత్సవ కమిటీ సభ్యులు పవిత్రం శ్రీనివాస్, కొట్టె శంకరయ్య, కొట్టె సతీష్, ఉన్నం అంజయ్య, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, మారగోని సంతోష్, పాగె రంజిత్ కుమార్, దుర్గం తిరుపతి, చీమల రాజు, చీమల శీను, చీమల వెంకటస్వామి, ఆత్మకూరి కుమార్ యాదవ్, మార్క రాము, గౌడ్,అనంతల శ్రీనివాస్, అనంతల రమేష్ బాబు,మద్ది నవీన్ కుమార్,,జలమయ్య, కొట్టే మహేష్, నరివెద్ది సత్యం, విద్యార్థులు, ప్రజలు, యువత,ఉత్సవ కమిటీ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

## కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: కొమ్మాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతర పోస్టర్ ను గురువారం హనుమకొండ భవాని నగర్ లోని క్యాంపు కార్యాలయం నందు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఫిబ్రవరి 23వ తేదీ నుండి మార్చు 3వ తేదీ వరకు జాతర నిర్వహించబడుతుందని తెలిపారు.అలాగే ఫిబ్రవరి 27వ తేదీ శుక్రవారం రాత్రి 10.00 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని



అన్నారు.







## సహజ సిద్ధమైన వ్యవసాయంపై అవగాహన కల్పించిన ఏవో భూక్య మహేందర్



నెల్లికుదురు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్(సూర్య): రసాయనాలు ఫర్టిలైజర్లు అన్నివాడకుండా సహజ సిద్ధమైనవ్యవసాయాలను ప్రోత్సహించాలని సర్పంచ్ గోగులమమతప్రశాంత్ అన్నారు.గురువారం మండలంలోని వావిలాల గ్రామపంచాయతీ ఆవరణంలోసర్పంచ్ మమత అధ్యక్షతనజాతీయ సహజ వ్యవసాయంపైరైతులకు ఏవోభూక్య మహేందర్ అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూసహజ సిద్ధ వ్యవసాయానికి గతంలో ఎన్నుకున్న 150 మంది రైతులకు,మిగిలిన గ్రామ రైతులకురసానిక ఎరువులు లేకుండా సహజ సిద్ధమైన వ్యవసాయం చేయడానికిగల అవగాహన ను కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శివెంకన్న,ఏ ఈ ఓ ప్రతిభ,మాజీ ఎంపిటిసి మంగ్యా నాయక్, రమేష్ నాయక్,రైతుల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన కమిటీ డైరెక్టర్ గా తోట గట్టయ్య



టేకుమట్ల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కమిటీ డైరెక్టర్ గా టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన తోట గట్టయ్యను నియమించినట్లు తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో 15 మంది డైరెక్టర్లను నియమించగా అందులో భాగంగానే తోట గట్టయ్యను డైరెక్టర్ గా నియమించారని తెలిపారు. ఈ సందర్భంగా కొడవటంచ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం లో ఏర్పాటుచేసిన సన్మానోత్సవ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా నియామకం అయిన డైరెక్టర్ తోట గట్టయ్యను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కమిటీ నూతన డైరెక్టర్ గా నియమితులైన తోట గట్టయ్య మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కు, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులకు మండల నాయకులకు, సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన అన్నారు.



# కాంగ్రెస్ నాయకులు అసత్యాపు ఆరోపణలు మానుకోవాలి



### టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి

వర్ధన్నపేట ఫిబ్రవరి 19 ఆంధ్రజ్యోతి : కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇకనైన అసత్యాపు ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో ప్రజల అగ్రహానికి గురి కాక తప్పదని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధు, మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామిలు అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న చౌకబారు పనులు మానుకోవాలని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నప్పటికి మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ రెండు వేల ఎకరాల భూమి కబ్జా చేసినట్లు చేసిన ఆరోపణలు విచారణ చేసి ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాదానం చెప్పాలన్నారు. ప్రజలకు చేరువలో ఉంటూ ప్రభత్వ సంక్షేమ పథకాలను అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన క్యాంపు కార్యాలయాలను గౌస్ట్ హౌస్లుగా పరిగణించడంలోనే కాంగ్రెస్ నాయకులు అనాలోచిత విధానం అర్థమవుతుందనిఎద్దెవా చేశారు. అక్రమ మార్గాల్లో చైర్మన్లు అయ్యి స్థాయి మరిచిపోయి మా నాయకులను విమర్శిస్తే కార్యకర్తల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, కౌన్సిలర్ సిలువేరు కుమారస్వామి, గుజ్జ వీరన్న, తుమ్మల అరుణశ్రీధర్, బానోతు జ్యోతినవీన్, మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, నాయకులు తుమ్మల యాకయ్య, డాక్టర్ కొండేటి శ్రీనివాస్, కొండేటి సంపత్, సుధాకర్, జన్ను రాములు, గడ్డం రాజు, ఎర్ర శ్రావణ్, కంజర్ల మహేష్, కన్నం కుమారస్వామి, గబ్బెట బాబు, కొండేటి సాయి, తదితరులు పాల్గోన్నారు.

# సంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

వర్ధన్నపేట ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య: సంక్రమిత వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉంటూ తమ ఉద్యోగ ధర్మాన్ని పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. గురువారం ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ వర్ధన్నపేట 2 లలో పర్యటించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సేవలపై రికార్డులపై పరిశీలన చేసి తగు సూచనలు చేయడం జరిగినది. ఈమధ్య సంక్రమిత వ్యాధులు జ్వరము, టైపాయిడ్, మలేరియా, డెంగ్యూ మొదలగు వ్యాధులు వస్తున్నాయని తెలుసుకొని వాటిని నివారించడానికి తగిన సూచనలు చేసి సిబ్బందిని అప్రమత్తత చేశారు. ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట డి సి హెచ్ స్ డాక్టర్ రామ్మూర్తి ద్వారా వ్యాధిగ్రస్తుల వివరాలను తెలుసుకొని తగిన సూచనలు చేయడం జరిగినది. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఇంటింటి సర్వే ద్వారా ఎవరైనా ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారి పేరును నమోదు చేసుకొని



వైద్యాధికారి వద్దకు తీసుకు వెళ్లి పరీక్షలు చికిత్సలు సరైన సమయానికి అందించి ప్రజలకు అనారోగ్య సమస్యలు రాకుండా చూడాలని తెలిపినారు ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు అందరూ వారి వారి యొక్క ఉద్యోగ ధర్మమును సమయ భావన పాటించి సేవలందించాలని కోరి నారు . ఎవరైనా నిర్లక్ష్యంగా వివరిం చినట్లయితే వారి పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జాతీ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు ఆరోగ్య విద్య బోధించాలని వ్యాధులకు గురికాకుండా ఉండాలని సిబ్బందిని కోరినారు. ప్రజలు కూడా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వివరించిన ఆరోగ్య సూత్రాలను పాటించిన వ్యాధులకు గురికాకుండా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రామ్మూర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి వైద్యాధికారి డాక్టర్ అరుణ్ చంద్ర సిసి నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.





# హిందూ ధర్మం కోసం పోరాడిన యోధుడు ఛత్రపతి శివాజీ

### శివాజీ జయంతి ఉత్సవాల్లో భాగంగా భారీ ర్యాలీ





గోవిందరావుపేట, ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్ సూర్య) : హిందూ ధర్మం కోసం పోరాడిన గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని పలువురు వక్తలు కొనియాడారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని మచ్చాపురం గ్రామం నుండి చల్వాయి గ్రామం మీదుగా గోవిందరావుపేట గ్రామం వరకు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ జై అంటూ చేసిన నినాదాలు గ్రామాల్లో మారుమోగి పోయాయి ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో హిందూ ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు కోరారు. డీజే ర్యాలీతో సాగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ర్యాలీ అందరిని ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజ్ అభిమానులు వడ్డేపల్లి మణిచందు, సోన్నాయిల శ్రీను, ఎజ్జు రేవంత్, బిజెపి నేత వల్పదాసు రవి చందర్, పలువురు గ్రామస్తులు అభిమానులు, తదితరులతో పాటు రెండు వందల మంది పాల్గొన్నారు.

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



పరకాల, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య: భారతీయ పరా క్రమానికి ధైర్య సాహసాలకు నిలువుటద్దాం స్వరాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ వేడుకు లను విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ పరకాల శాఖ ఆద్వర్యంలో బైక్ ర్యాలి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పరకాలలోని శివాజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నాగబండి విధ్యాసాగర్ మాట్లడుతు అన్యాయానికి వృతిరేఖంగా పోరాడి హైందవ ధర్మాన్ని రక్షించిన గొప్ప వీరుడు అని, పరిపాలన దక్షత, గెరిల్లా యుద్ధ తంత్రలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశంకోసం ధర్మాన్ని రక్షించడానికి నేటి యువతి యువకులు పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు స్త్రీలను గౌరవించని రాజ్యానికి భవిష్యత ఉండదని పేర్కొన్నారు.అపరమైన మొఘలు సైన్యాన్ని తన గేర్రిల్లా యుద్ధ తంత్రాలతో గడగడ లాడించిన ధైర్యశాలి చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు.అఫ్జల్ ఖాన్ ను అంత చేయడం, ఆగ్రా కోట నుండి తప్పించుకోవడం అయన ధైర్య సహాసాలకు నిదర్శనం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహకార్యదర్శి గండ్ర శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కారదర్శి సుర రఘు, ఉపాధ్యక్షులు యుగేందర్ . భజరంగ్ దళ్ సంయోజక్ పేరాల రమేష్, రాజు తుమ్మ సతీష్, యుగేంద్ర చారీ, బిజెపి కౌన్సిలర్స్ ఆకుల లావణ్య శ్రీధర్, కుక్కల విజయ్, ఆర్ పి జయంత్ లాల్ , రజనీకాంత్ పురుషోత్తం ,సల్పాల సురేష్, అఖిల్ , గోపినాథ్, విక్రమ్ రఘుపతి, వెంకట్, దేవేందర్, రాజ్ కుమర్, నర్సింగ్, తిరుపతి, జనార్దన్, స్థానిక యువకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గం

### ములుగు మున్సిపాలిటీలో బాధ్యతల స్వీకరణ
### సన్మానించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్

ములుగు, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య : ములుగు నూతన మున్సిపాలిటీ పాలకవర్గం గురువారం కొలువుదీరింది. చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్ పర్సన్ ఆసియా షాహీన్ మిర్జా తోపాటు 18మంది కౌన్సిలర్లు బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి స్వాగతం తెలుపగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బానోతు రవిచందర్ వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ కొత్తగా గెలుపొందిన కౌన్సిలర్లు ప్రజాసేవలో అంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ మన్ననలు పొందాలని, ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకొని వార్డుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చైర్ పర్సన్ చంద్రకళ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన





మున్సిపాలిటీకి తొలి బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లను కలుపుకొని సమిష్టిగా ములుగును అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర మంత్రి సీతక్క సహకారంతో ఇప్పటికే పలు నిధులు మంజూరై ఉన్నాయని, మరిన్ని నిధులు మంజూరు చేయించుకొని సుస్థితర పాలన చేపడుతామన్నారు. రాజకీయాలకతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆలోతు పద్మ, కోగిల లక్ష్మీ, యాసం వసంత రవి, గుంటోజు పావని, గుగ్గిళ్ల దివ్య సుజన్, బైకాని సునీత ఓదెలు, నల్లెల్ల స్వాతి భరత్, గంద్రకోట వాణి కుమార్, గజ్జెల సుస్మిత, కేశెట్టి నవీన్, పోరిక రాజు నాయక్, సిలువేరు సాంబయ్య, రేసోజు పద్మ వేణు, ఎండీ.కుత్బుద్దీన్, గోనెల భరత్ కుమార్, బైకాని అనూష సాగర్, పొడాల ఓంప్రకాస్, కొత్త సురేందర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య: మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ వనదేవతలను మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి , కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు






నిర్వహించి, గద్దెల వద్ద మొక్కలను చెల్లించుకున్నారు. వనదేవతల ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.







### మధ్యాహ్న భోజనం కార్మికురాలి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

గోవిందరావుపేట, ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న అనిరెడ్డి మణెమ్మ ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని పరమార్శించి కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎంతో శ్రమకోర్చి పనిచేస్తున్నారు మధ్యాహ్న భోజన కార్మికుల తరపున ఏఐటీయూసీ యూనియన్ ఎన్నో పోరాటాలు చేస్తూ వారికి అండగా నిలిచిందని, గత ప్రభుత్వాలు ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండానే కాల యాపన జరపడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం అయినా మధ్యాహ్న భోజన కార్మికులను అనిరెడ్డి మణెమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల ములుగు జిల్లా అధ్యక్షురాలు సామ రమా లక్ష్మి, సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి వడి సారయ్య, తదితర సంఘాలకు చెందిన నాయకులు కార్మికులు పాల్గొన్నారు.



# దైర్యానికి ధీరత్వానికి మారుపేరు ఛత్రపతి శివాజీ



## తాడిచెర్ల యూత్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి జయంతి వేడుకలు

మల్హార్, ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : భారతమాత ముద్దు బిడ్డ, దైర్యానికి ధీరత్వానికి, దేశభక్తికి మారు పేరు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని యూత్ నాయకులు బండి రణదీర్ రావు, సుంకరి సాయి పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని హనుమాన్ సెంటర్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను యూత్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం మొగల్ రాజులను ఎదురించి పోరాడిన యోదుడని హిందూ ధర్మ పరిరక్షణ కోసం వారు చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. తన రాజ్యంలోని ఆడవాళ్లు అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను సైతం తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. శివాజీ మహరాజ్ కు ఉన్న దేశభక్తి, దైర్య సహసాలు పరిపాలనలో చూపిన ప్రతిభ నేటి యువతకు ఆదర్శమని పేర్కొని శివాజీ మహరాజ్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ మల్క మోహనరావు, తెలంగాణ ఉద్యమ కారులు పోలోజు సత్యనారాయణ పాల్గొన్నారు. యుత్ నాయకులు ముడితనపెల్లి మల్లీకార్జున్, పెద్ది మధూకర్, తిక్క వినయ్, రావుల రాహుల్, శేనం నిఖిల్, రావుల శశి, పైడాకుల సందీప్, జె రాజేందర్, సాయి చరణ్, ప్రదీప్, అబినవ్, అఖిల్, లడ్డూ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల రామయ్యకు భక్తితో గోటి తలంబ్రాల కార్యక్రమం

గణపురం రూరల్ ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మారావుపేట లో గోటి తాళంబ్రాల కార్యక్రమం శ్రీ రామదాసు సేవ సమితి ఆధ్వర్యంలో ప్రారంభించి పదకొండు రోజులు పూర్తయిందని జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.గత కొన్ని సంవత్సరాలనుండి భద్రాచలం సీతారాముల కల్యాణనికి గోటి తాళంబ్రాలు సేవ సమితి ఆధ్వర్యంలో పంపించడం జరుగుతుందని ఈ సంవత్సరం మన జిల్లతో పాటు హన్మకొండ జిల్లా, ములుగు జిల్లాల నుండి కూడా ఈ సేవ సమితి నుండి ఈ సారి భారీగా గోటి తాళంబ్రాల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు ప్రతి రోజు భక్తి శ్రద్దలతో అందరూ ఒక్కచోట చేరి సమిష్టిగా





చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం శ్రీ రామదాసు సేవ సమితి శ్రీ రామ దాసు భజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈనాటి కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆరెందాల లలిత శంకరయ్య సేవ సమితి అధ్యక్షులు బెనికి రాజేందర్ ఉపాధ్యక్షులు పనికెలా శివకృష్ణ భజన మండలి అధ్యక్షులు ఆకుల దామోదర్ ఉపాధ్యక్షులు దూలం శంకర్ మహిళా సేవ సమితి అధ్యక్షులు పనికేలా వసంత ఉపాధ్యక్షులు జీడీ స్వర్ణలత సమితి సభ్యులు గందే శ్రీనివాస్ సింగం రాజవిరు పాలకుర్తి సాంబయ్య రౌతు ఓదెలు గందే పద్మ తిప్పని వినోద తదితరులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామంలో నూతన సర్పంచులు కొలువుదీరిన.... కరువైన అభివృద్ధి

## గ్రామవీధులు మురికికాలువ వలె కనిపిస్తున్నవైనం

నెల్లికుదురు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్(సూర్య) గత కొన్ని నెలలుగా సర్పంచులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడినసంగతి అందరికీ తెలిసినప్పటికీ నూతనంగా సర్పంచులు కొలువుదీరినఇంతవరకు గ్రామ అభివృద్ధి నోచుకోకపోవడం దురదృష్టకరమని గ్రామస్తులువాపోతున్నారు. గురువారం మండలం లోని నరసింహుల గూడెంగ్రామంలో గ్రామపంచాయతీకి అడుగు దూరంలోనేవీధులు సైడ్ కాలువనుపొంచి ఉండి దుర్వాసనను వెలువరుస్తున్నాయి. నెల్లికుదురు నుండిజంగిలిగొండ కొత్తూరుకు వెళ్లేదారి కావడంతో నిత్యంవాహనాలతో రాకపోకలు కొనసాగిస్తున్న క్రమంలో అనేకమంది దుర్వాసనతో బురదలో జారిపడిపోవడంవంటిసమస్యలుఎదుర్కొంటూన్నారని అన్నారు.గతంలో ప్రభుత్వం ఇంటింటికి ఇంకుడుగుంత ఏర్పాటు చేయాలని సూచించినప్పటికీ,గ్రామాలలో అవగాహన లేక ఇంకుడు గుంతలు నిర్మించకపోవడంతోఇళ్లలో నుంచి వచ్చే నీరురోడ్డు పైకి చేరితీవ్రమైన దుర్వాసన



విలువరుస్తుండడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాన్ని పర్యవేక్షించిగ్రామాన్ని శుభ్రంగా మార్చాలని కోరారు.



## మహిళా సాధికారత శిక్షణలో సర్పంచ్ వనిత

గీసుగొండ ఫిబ్రవరి మేజర్ న్యూస్ (సూర్య): మహిళా సాధికారత గ్రామాభివృద్ధి,పంచాయతీరాజ్ చట్టాలపై నాలుగు రోజుల పాటు ప్రత్యేక శిక్షణలో పాల్గొన్నట్లు మండలంలోని బొడ్డు చింతపల్లి గ్రామ సర్పంచ్ పోగుల వనిత యుగేందర్ తెలిపారు.ఎన్ఐఆర్డీలో నాలుగు రోజులపాటు శిక్షణ కొనసాగుతుందని,వరంగల్ జిల్లా నుండి 9 మంది సర్పంచ్ లు మాత్రమే హాజరయ్యారని అన్నారు.శిక్షణలో నాయకత్వ లక్షణాలు, ప్రజలకు అందించే సేవలపై విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నారన్నారు. జిల్లా నుంచి 9మంది సర్పంచ్ లు హాజరు కాగా మండలం నుండి తనతోపాటు మరియాపురం సర్పంచ్,ఆరేపల్లి సర్పంచ్ ఉన్నారన్నారు.నీటి సరఫరా,వీధిలైట్లు, పారిశుధ్యం,అభి వృద్ధి పనులు,పన్నుల వసూళ్లు, ప్రభుత్వ పథకాలు,విద్య, వైద్యం,వ్యవసాయం,విద్యుత్ వంటి అంశాలపై తరగతులు జరుగుతున్నట్లు తెలిపారు.నేటి వరకు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు.

## పెద్దతూండ్లలో పంపుసెట్ల పంపిణి సర్పంచ్ బండారి నర్సింగం



మల్హార్,ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం పి.ఎం.కే.ఎస్.వై 2.0 పథకంలో భాగంగా లబ్ధిదారులకు పంపు సెట్లను గ్రామ సర్పంచ్ బండారి నర్సింగం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ల రవీందర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్, వార్డు సభ్యులు తాటికొండ కేశవచారి, బియ్యని శ్రీనివాస్, కుమార్, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన త్రాగు నీటి సరఫరా కోసం చర్యలు కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ



మల్హార్, ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య : గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటి సరఫరా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ తెలియజేశారు. గురువారం కొయ్యూరు గ్రామంలో భగిరథ స్పెషల్ డ్రైవ్ లో బాగంగా గ్రామంలోని రెండో వార్డులో మిషన్ భగీరథ పైపులైన్, సైడ్ డ్రైన్ నాలీ పనులు మరమ్మతులు చేపట్టగా అట్టి పనులను సర్పంచ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి కుమార్, భగిరథ ఏఈ అలేఖ్య, పంచాయతీ కార్యదర్శి రాజు, వర్క్ ఇన్స్పెక్టర్ దేవేందర్, మాజీ సర్పంచ్ లింగమూర్తి, వార్డు సభ్యులు ఎడ్ల మధుసూదన్, ఎడ్ల పెద్ద నారయణ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ జీవితాన్ని యువత మార్గదర్శకంగా తీసుకోవాలి

## - ఘనంగా 369వ శివాజీ జయంతి వేడుకలు

నెల్లికుదురు ఫిబ్రవరి19, మేజర్ సూర్య (న్యూస్) : చత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని నేటి యువత గంగా తీసుకొని సమాజాభివృద్ధిలో తనదైన పాత్రను పోషించాలని సర్పంచ్ మాదరి ప్రశాంత్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని శ్రీరామగిరి గ్రామపంచాయతీ ఆవరణంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూవర్ణ వ్యవస్థను ప్రశ్నించిన ప్రజా పాలకుడు శివాజీ మహారాజ్ అని తెలిపారు. శివాజీ మహారాజ్ చరిత్ర, ధైర్యసాహసాలు, దేశభక్తి కోసం చేసిన సేవలను కొనియాడారు.నేటి సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు శివాజీ మహారాజ్ వంటి ధైర్యం, దేశభక్తి, దైవభక్తి



గురించి తెలియజేయాలని అన్నారు.వారితో పంచాయతీ కార్యదర్శి సుంకరి మధు, గ్రామ ఉపసర్పంచ్ రామగిరి సుమన్, బెల్లి నరసయ్య,ఆవులవెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అయోడిన్ లోపం వ్యాధి పై నేడు అవగాహన

- 6 నుండి 12 సంవత్సరాల వయసు గల పిల్లలకు గాయిటర్ పరీక్షలు
- అయోడిన్ కలిగిన ఉప్పునే వాడాలి
- వైద్యాధికారి డాక్టర్ కవిత

దంతాలపల్లి,ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): అయోడిన్ కలిగిన ఉప్పుని మాత్రమే వాడాలని దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు.గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆదేశానుసారం పెద్దముప్పారం గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు జాతీయ అయోడిన్ లోపం వ్యాధి నియంత్రణ పై నేడు అవగాహన సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.భారత ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా మహబూబాబాద్ జిల్లాను ఎంపిక చేసి,జిల్లాలో 30 గ్రామాల్లోని పాఠశాలలను ఎంపిక చేశారని,దానిలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్ వాహిని ఆధ్వర్యంలో 6 నుండి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ గాయిటర్ పరీక్ష నిర్వహించి,వ్యాధిపై అవగాహన కల్పిస్తామని,ముఖ్యంగా అయోడిన్ కలిగిన ఉప్పుని వాడుతూ ఏడాదిలో ఒక్కసారి థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలని,గర్భిణులు,చిన్నపిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ గ్రంధి దెబ్బతింటే హైపో థైరాయిడిజం,హైపర్ థైరాయిడిజం, గాయిటర్ వంటి సమస్యలు తలెత్తుతాయని, ఒక్కోసారి థైరాయిడ్ క్యాన్సర్ వంటి అరుదైన వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని, వీటిని ఆదిలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చు



అన్నారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు,చేపలు,చికెన్, కోడిగుడ్లు,చిక్కుళ్ళు వంటి ప్రోటీన్లు అధికంగా ఉండే సమతుల ఆహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు.

# మరిపెడలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

## - మరిపెడ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ,శోభాయాత్ర



మరిపెడ,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్(సూర్య): ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను మరిపెడ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 10,11,12,13వ వార్డుల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆటో స్టాండ్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ,శోభాయాత్ర ప్రధాన వీధుల గుండా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ దేశాన్ని ఎందరో రాజులు పరిపాలించినప్పటికీ సద్గుణ సంపన్నుడుగా పేరొందిన మహారాజుల్లో ఛత్రపతి శివాజీ ఒక్కరని తెలిపారు. సర్వమతాలను సమానంగా చూస్తూ స్త్రీలు,పిల్లలు, వృద్ధులను గౌరవించడంలో తనకుతానే సాటిగా నిలిచారన్నారు.ఛత్రపతి శివాజీ అంకిత భావం, మచ్చలేని వ్యక్తిత్వం ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని,దేశాన్ని అనేక మంది రాజులు పరిపాలించిన టికి ఈ లక్షణాలు శివాజీని గొప్ప రాజుగా చేశాయని పేర్కొన్నారు.మొఘల్ రాజుల పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణ ఛత్రపతి శివాజీ చూపిన చొరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు. తన తల్లి జిజియాబాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత విస్తరణ కోసం భీకరమైన యుద్ధాలు చేసి హిందువులను కాపాడిన ఘనత శివాజీ దని అన్నారు.ఆనాటి మొఘల్ రాజులను ఎదుర్కొని హిందూ మత రక్షణ కోసం పాటుపడిన యోధుడు శివాజీ అని కొనియాడారు.ఈ దేశ యువతకు మరాఠా యోధులు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకం అని,వారి మార్గంలో మనం అంతా నడవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.ప్రతి పౌరుడు ముందుగా దేశభద్రతకు పాటుపడుతూ దేశ హితం కోసం ముందుకెళ్లాలని తెలిపారు. యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. అనంతరం శివాజీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు దేవరశెట్టి గణేష్,అక్కినపల్లి భాస్కర్, బయ్య మహేష్,దేవరశెట్టి ఉమేష్,దేవరశెట్టి శ్రీకాంత్,కేశోజు వేణు, గంధసిరి ఉమేష్,గణేష్, కరుణాకర్,రాజు,వెర్మరెడ్డి సంతోష్ రెడ్డి,ముదిరెడ్డి నరేష్ రెడ్డి,ఉప్పల రమేష్, బొజ్జ సాయి,సునీల్, చిదుముల సాయి, నాగరాజు,హరీష్,యువత, హిందూ బంధవులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల స్లాబ్ నిర్మాణంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్





నెల్లికుదురు వారి 19 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో ఒకరైన తుప్పతూరి అనసూయ ఇంటి నిర్మాణంలో భాగంగా గురువారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో గ్రామ సర్పంచ్ బొల్లి కొండ చైతన్య నాగరాజు కొబ్బరికాయ కొట్టి స్లాప్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ సహకారంతో ప్రజలు లబ్ధి చేకురుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగరాజు, రాజు యాదవ్, సతీష్ యాదవ్, అనంత్ రెడ్డి, కొలిపాక వెంకన్న, తూళ్ళ వెంకన్న,శ్రీరామ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీటీఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులుగా కీర్తి నాగయ్య

## - ప్రధాన కార్యదర్శిగా మదన్మోహన్



కేసముద్రం,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులుగా కీర్తి నాగయ్య, ఉపాధ్యక్షులు గా ఎం. యాకాంబరం, కె.వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి. మదన్మోహన్, కార్యదర్శులుగా డి. మల్లేశం, ఆర్.శివరాజ్, జిల్లా కౌన్సిలర్ గా జి. శ్రీనివాస్, ఎం.భీముడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా డి.రవీందర్, సభ్యులుగా ఎస్.రవి,సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి దేవేందర్ రాజు, ఎన్నికల పరిశీలకులుగా ఎం. భీముడు వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి నివేదికను తెప్పించుకొని సత్వరమే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరగా అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల పరిశీలకులు భీముడు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే నిలిపివేయాలని, సి పీ ఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని,పెండింగ్ డిఏలను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు కీర్తి నాగయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు వారి మూల వేతనం నుండి 1.5 శాతం కట్ చేయకుండా ప్రభుత్వమే నిధిని ఏర్పాటు చేసి హెల్త్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బి.హరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకర్థం

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

## - పాఠశాల ఉపాధ్యాయులకు డైరీలు పంపిణి..





కేసముద్రం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): సేవా భావం, సమాజంపై మమకారం ఉంటే మనిషి లేకపోయినా ఆయన ఆలోచనలు నిలిచి పోతాయని మరోసారి రుజువైంది. గ్రామ అభివృద్ధి, విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థంగా అర్వణపల్లి గ్రామంలో గురువారం హృదయాన్ని హత్తుకునే కార్యక్రమం నిర్వహించా రు.గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా అవసరమైన పరీక్షా ప్యాడ్లు, పెన్నులను ఆయన మనవళ్లు అర్ణవ్ కృష్ణ రెడ్డి,అవ్యాన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇదే సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల కు డైరీలను అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వేం పురు షోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించా రు. అనంతరం విద్యార్థుల మధ్య కూర్చొని వారికి స్వయంగా పరీక్షా సామగ్రిని అందించడం విశేషంగా నిలిచింది. చిన్నారుల ముఖాల్లో కనిపించిన ఆనందం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా అర్ణవ్ కృష్ణ రెడ్డి,అవ్యాన్ రెడ్డి మాట్లాడుతూ.. మా తాతయ్య ప్రజల కష్ట సుఖాల్లో భాగస్వామ్యమై గ్రామాభివృద్ధికి కృషి చేశారని, ఆయన సేవాస్ఫూర్తిని మేము కొనసాగించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపడతాం” అని తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని ఆశీర్వదించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, పరీక్షల సమయం దగ్గరపడుతున్న వేళ విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో ఉత్సాహాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు. గ్రామ మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ, “సమాజానికి మేలు చేసే విలువలు ఇలాగే తరతరాలకు చేరాలని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులోనూ విద్య, ఆరోగ్యం రంగాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగిం చాలని గ్రామ ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు, మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.వేం పురు షోత్తం రెడ్డి సేవాస్ఫూర్తి గ్రామంలో చిరస్థాయిగా నిలిచేలా ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది.

# చీటూరు ప్రాథమిక పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



## - సర్పంచ్ బర్ల గణేష్



లింగాలఘణపురం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా మంజూరైన మూత్రశాలలు మరియు మరుగుదొడ్ల నిర్మాణ పనులను గురువారం గ్రామ సర్పంచ్ బర్ల గణేష్ ఘనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో ముగ్గు పోసి, శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని, ముఖ్యంగా బాలికల పారిశు ద్ధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో విద్యనభ్యసించేలా గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలబోయిన ఎల్లయ్య, వార్డు సభ్యులు అయిలా పరశు రాములు, కొడిశాల అనిత, చిలుపురం మంజుల రవి, మాజీ ఎంపీపీ పసుల సోమనర్సయ్య, నాయకులు సావిల్ల సోమయ్య, ఈదులకంటి మహేందర్, నిర్మాణ మేస్త్రి పసుల ఎల్లయ్య మరియు గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలు మంగమ్మ కుటుంబానికి అండగా గ్రామ నాయకులు

## - రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత



కేసముద్రం,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన మాలోత్ మంగమ్మ ఇటీవల మృతిచెందగా గురువారం దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు.పలువురు గ్రామ నాయకులు కందునూరి మహేష్, మాలోత్ జనార్ధన్,భూక్య లింగ్య,బొట్టు రమేష్, భూక్య వీరన్న, భూక్య కరుణాకర్, జాటోత్ రాజేందర్, భూక్య రఘుపతి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై మంగమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్ట సమయంలో మృతురాలి కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో, మంగమ్మ కుమారులు హరిలాల్, శ్రీనివాస్, బాబులకు ఖర్చుల నిమిత్తం నాయకులు అందరూ కలిసి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పో వడం బాధాకరమని,ఆ దేవుడు మృతురాలి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.

# నెల్లుట్ల గ్రామంలో కొయ్యడ అండాలు మృతి

## - నివాళులర్పించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



లింగాలఘణపురం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామానికి చెందిన కొయ్యడ అండాలు మరణించడం పట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం నాడు అండాలు నివాసానికి చేరుకున్న సర్పంచ్, వారి పార్థివ దేహంపై పూలమాల ఉంచి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.ఈ నివాళులర్పించిన వారిలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్, వార్డ్ సభ్యులు కొయ్యడ అనిల్, బత్తిని వేణు గౌడ్, బండారి మమత ఉన్నారు.అలాగే నాయకులు కొయ్యడ రాంచెంద్రం, రామలింగం, సోమయ్య, శెట్టయ్య, బత్తిని బిక్షపతి, కొయ్యడ శ్రీనివాస్, శివరాత్రి ఎల్లయ్య, దీకొండ రాజు, అరె బిక్షపతి, మొగులగోని శ్రీహరి, మాచర్ల మహేందర్, గొరిగే మధు, బండారి నరసింహులు, స్వామి, ఆంజనేయులు, శ్యామల వెంకటేష్, శంకర్ మరియు పలువురు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# ముల్కనూర్‌లో రేపు మెగా వైద్య శిబిరం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్ సూర్య): ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో శనివారం ఉదయం 9 గంటలకు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది వెంకటనారాయణ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి అప్పయ్య ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయి నిపుణ వైద్యులతో పాటు వివిధ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్యులు పాల్గొని రోగులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. శిబిరంలో రక్తపరీక్షలు సహా పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు తదుపరి చికిత్సకు మార్గదర్శకాలు అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధిక సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శివాజీ స్ఫూర్తితో యువకులు రాణించాలి

- శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి
- అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శోభాయాత్ర, బైక్ ర్యాలీ
- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్





కొడకండ్ల, ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) : ఛత్రపతి శివాజీ మహా రాజ్ స్ఫూర్తి తో యువకులు అన్ని రంగాల్లో రాణించాలి అని కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. గురువారము మండల కేంద్రంలో శివాజీ మహా రాజ్ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహా రాజ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన శోభా యాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శివాజీ మహా రాజ్ హిందూ ధర్మ రక్షణకోసం,మొఘల్ చక్రవర్తులపై పోరాడిన పటిమను గుర్తు చేశారు. బానిస సంకెళ్ళ విముక్తి కోసం స్వతంత్ర స్వపరిపాలన కోసం శివాజీ మహా రాజ్ చేసినపోరటలు యువతకు స్ఫూర్తి గా నిలుస్తాయని అన్నారు. దైవ భక్తి , దేశ భక్తి , తల్లి దండ్రుల పైన గౌరవం తో యువకులు ఉండాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ తో ఎదగాలని సూచించారు. గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. క్రమంలో మాజీ సర్పంచ్ మధుసూదన,ఏఎంపీ మాజీ చైర్మెన్ పేరం రాము, ఉప సర్పంచ్ షన్న, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కోటేశ్వర్ రావు, వార్డ్ సభ్యులు, యువజన నాయకులు దూలం నరేష్, కృపాకర్, రాజు, సన్నీ, ఉపేందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్నకు ఘన సన్మానం..



కేసముద్రం,ఫిబ్రవరి 19: మేజర్ న్యూస్ (సూర్య) కేసముద్రం మున్సిపాలిటీ నూతన, తొలి చైర్ పర్సన్ బానోతు సునీత వెంకన్న ను గురువారం కేసముద్రం మున్సి పాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి రోడ్,ప్రైమరీ స్కూల్ ముందు మెయిన్ రోడ్డు లోని పెద్దలు బానోతు బిక్షపతి,కందు కూరి వీరేంద్ర చారి,ఎండి. సలీం,బెతు కృష్ణమూర్తి, బైక్ మెకానిక్ విజయ్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపా ధ్యాయుడు దేవ్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు కేసముద్రం మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని, ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు కేసముద్రం కు కేటాయించే లా చూడాలని మున్సిపల్ చైర్ పర్సన్ భానోత్ సునీత వెంకన్న ను కోరారు.

# గ్రామ పరిశుద్ధ్య కార్మికులే నిజమైన సేవకులు

- పారిశుద్ధ్య కార్మికులకు కిట్ల పంపిణీ
- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



కొడకండ్ల,ఫిబ్రవరి19 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామ పంచాయతీ లో పని చేసే కార్మికులే ప్రజలకు నిజమైన సేవకులు అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్మికులకు పారిశుధ్య పనులకు సంబంధించిన కిట్లను కార్యదర్శి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంపరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులు నిత్యం కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. గ్రామ పంచాయతీ తరుపున సిబ్బంది కి అన్ని విధాల సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

# బండ్లగూడెంలో చారిత్రక ఘట్టం



## - మండలంలోనే తొలి ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

లింగాలఘణపురం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) : హిందూ స్వరాజ్య స్థాపకుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బండ్లగూడెం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మండలంలోనే మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని గురువారం గ్రామస్తులు మరియు ప్రముఖుల సమక్షంలో అత్యంత వైభవంగా ఆవిష్కరించారు.ప్రజా భాగస్వామ్యంతో విగ్రహ ఏర్పాటు ఏ ప్రభుత్వ సహాయం ఆశించకుండా,గ్రామ యువత మరియు పెద్దల చొరవతో, గ్రామస్తులందరూ స్వచ్ఛందంగా విరాళాలు (చందాలు) సేకరించి ఈ విగ్రహాన్ని ప్రతిష్టించడం విశేషం. శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుంటూ, గ్రామంలో ఐక్యతను చాటడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మడికొండ శ్రీధర్ రెడ్డి, కాటం కుమారస్వామి పాల్గొన్నారు. వారు విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ కేవలం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని, భారతీయతకు, ధైర్యానికి నిలువెత్తు సాక్ష్యమని కొనియాడారు.స్థానిక సర్పంచ్ పోరెడ్డి సంతోషి మల్లారెడ్డి మాట్లాడుతూ, మన మండలంలోనే మొదటి శివాజీ విగ్రహం మన బండ్లగూడెం గ్రామంలో ఉండటం గర్వకారణమని, విగ్రహ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు సోమీడి వెంకట్ రెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం గ్రామంలో శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. యువత 'జై భవానీ.. జై శివాజీ' అంటూ చేసిన నినాదాలతో గ్రామం మారుమోగింది. ఈ కార్యక్రమం బండ్లగూడెం గ్రామ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.




# రంజాన్ కా మహీనా ఆ గయా

- రంజాన్ నెల సందర్భంగా ఉపవాసాల దీక్ష



మరిపెడ,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో రంజాన్ నెల సందర్భంగా ఉపవాసాల దీక్ష ప్రారంభమైనది.పట్టణ కేంద్రంలో ఉన్న జామా మసీద్ లో ముస్లిం సోదరులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా కమిటీ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.సీతారాంపురం హౌసింగ్ బోర్డు శివారులో ఉన్న రెహమానియా మసీదులో రంజాన్ మాసం మొదటి రోజు సహరి ఇఫ్తార్ విందు మహమ్మద్ అప్సర్ (ఫ్రూట్స్)ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు,పెద్దలు,పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.మగరిబ్ ప్రార్థనలో మత పెద్దలు రంజాన్ నెల పవిత్రత గురించి మాట్లాడారు.దివ్య ఖుర్ఆన్ సమస్త మానవాళికి మార్గదర్శక గ్రంథమని,దైవుని అభిష్టాన్ని, ప్రవక్త జీవన విధానాన్ని తెలియజేసే పవిత్ర గ్రంథమని వివరించారు.ఖుర్ఆన్ అంటే పఠించే గ్రంథమని,ఈ మాసంలో ఏకాగ్రతతో అర్థం చేసుకుంటూ పఠించాలని సూచించారు.దైనందిన కార్యక్రమాలకు తక్కువ సమయం కేటాయించి,మిగిలిన కాలాన్ని దైవనామ స్మరణ,ఖుర్ఆన్ పఠనం,ఆరాధనల్లో గడపాలని ఉపదేశించారు.ఈ 30 రోజులు కఠిన ఉపవాసాలతో దేవుని అనుగ్రహం పొందాలని కోరారు.ఈకార్యక్రమంలో మహమ్మద్ అప్సర్ (ఫ్రూట్స్),యాకుబ్ పాషా,హఫీజ్ సాజిద్,ఫైజ్ ఖాన్,భాషిత్ ఖాన్,ఫకీర్ సాబ్,కరెంట్ ఖాజా,అమీర్ బాబా,బ్యాంక్ సలీం,సయ్యద్ లతీఫ్,ఆర్ఫన్ మున్సిపల్ యాకుబ్ పాషా,రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.రంజాన్ మాసం భక్తి,దానధర్మాలతో గడిచే పవిత్ర మాసంగా ఈ ఏర్పాటు స్థానికంగా సానుకూల వాతావరణంగా మారింది.

# రాష్ట్రస్థాయి సెమినార్‌కు కల్వల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ఎంపిక







కేసముద్రం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని ఎస్ సీ ఈ ఆర్ టీ లో నిర్వహిస్తు న్న రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌కు కేసముద్రం మండలంలోని కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు బండారు నరేందర్ ఎంపిక కావడం విశేషం. మ్యాథమెటిక్స్ బిహైండ్ మిడ్ డే మీల్-రియలిస్టిక్ అప్రోచ్ టు లెర్నింగ్ మ్యాథమెటిక్స్ అనే అంశంపై ప్రధానోపాధ్యా యులు బండారు నరేందర్ సమర్పించిన పరిశోధన పత్రం రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకుంది. మహబూబాబాద్ జిల్లా నుంచి గణితశాస్త్ర విభాగంలో ఎంపికైన ఏకైక గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు బండారు నరేందర్ కావడం జిల్లాకే గర్వకారణం. మధ్యాహ్న భోజన పథకంలో ఉపయోగించే గణిత సూత్రాలను అన్వయిస్తూ విద్యార్థులకు గణితాన్ని నిత్యజీవితానికి అనుసంధానం చేసి, విశ్లేషణాత్మక దృష్టిని పెంపొందించే వినూత్న ప్రయత్నానికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ను అభినందిస్తూ, ఈ విజయం మిగతా ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆర్. ఏకాంబరం, బి. సత్య నారాయణ, తండ సదానందం, ఆర్, బిక్షపతి, ఎం. యాకాంబరం, బి. బాలశౌరెడ్డి, వి. రాజేంద్ర చారి, కె. రాములు, మార్గం శ్రీనివాస్, ఎండి జుబేర్ అలీ, కే. పార్వతి, వి. రాము, పిడి కొప్పుల శంకర్, నాగరాజు, ఆవుల లింగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు కళ్లెం వీరారెడ్డి, డి. గోపి, మోహనకృష్ణ, హరికృష్ణ, కృష్ణ, శ్రీదేవి, స్వరూప, దీప తదితరులు పాల్గొన్నారు.

## జై భవాని ట్రస్ట్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహా రాజ్ విగ్రహావిష్కరణ



బచ్చన్నపేట ఫిబ్రవరి 19మేజర్ న్యూస్ (సూర్య) :జై భవాని ట్రస్ట్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలం పడమటి కేశ్వపూర్ గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమోగ్ దేశపతి అలాగే గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహా అన్నదాన ప్రసాదం గడిల భాస్కర్ రెడ్డి స్పాన్సర్ చేశారు ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ తాడెం నరేందర్, వార్డు సభ్యులు, జై భవాని ట్రస్ట్ అధ్యక్షులు జిల్లా రమేష్, ఉపాధ్యక్షులు బండారి సంతోష్, ప్రధాన కార్యదర్శి శేరి యాదగిరి, కార్యదర్శి చిర్ర శేఖర్ రెడ్డి, కోశాధికారి వేముల చందు, ట్రస్ట్ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. గ్రామ ప్రజలందరికీ జై భవాని ట్రస్టు తరఫున ధన్యవాదలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు వృద్ధుడు మృతి



ఆత్మకూరు ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): తాను పడుకున్న మంచానికి నిప్పు అంటుకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఆత్మకూరు మండలంలోని మల్కపేట గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై తిరుపతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మల్కపేట గ్రామానికి చెందిన గుండె పోయిన సారంగం (60) బుధవారం రాత్రి సొంత ఇంటిలో మంచంపై నిద్రించే సమయంలో బీడీ తాగే క్రమంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని కాలి బూడిద అయ్యాడు. గురువారం తెల్లవారుజామున సారంగం తమ్ముడైన గుండెబోయిన రవి తన అన్న సారంగం ఇంటికి వెళ్లి చూడగా మంచం తో పాటు తన అన్న అయిన గుండె బోయిన సారంగం శరిరం పూర్తిగా కాలిపోయి ఉన్నాడు. అన్న రాత్రంతా అనేక బీడీలు కాల్చాడని అదే క్రమంలో తను పడుకున్న మంచం దుప్పట్లకు నిప్పు అంటుకొని మృతి చెంద్దరన్నారు. అన్న మృతి పై ఎలాంటి అనుమానం లేదని తెలిపినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు మల్కపేట గ్రామానికి వెళ్లి బాధితుడైన గుండెబోయిన రవి ఇంటి వద్దనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి .తిరుపతి తెలిపారు.

## వైష్ణవి హై స్కూల్ క్రీడా వేడుకలు ఘనంగా నిర్వహణ





జనగామ టౌన్ సూర్య ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్: వైష్ణవి హై స్కూల్ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో క్రీడా వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ క్రీడా వేడుకలు అధ్యాపకులు శ్రీధర్ మరియు శ్రీవిద్య మార్గదర్శకత్వంలో విజయవంతంగా నిర్వహించబడాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం పద్మాకర్, జోనల్ అకౌంటెంట్ ప్రవీణ్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సురేందర్ నాథ్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ క్రీడా పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో, క్రీడాస్ఫూర్తితో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయుల సహకారం, నిర్వహణ కమిటీ సమన్వయంతో ఈ క్రీడా వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

## టీఎస్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు భూసార పరీక్షలపై శిక్షణ





కేసముద్రం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ స్టేట్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్టీయల్ గురుకల బాలికల పాఠశాల యందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలోని 9వ, తరగతి విద్యార్థినులకు, భూసార పరీక్షలు, మట్టి నమూనా సేకరించే విధానం, భూసార పరీక్షల వలన ఉపయోగాలు , నేల ఆరోగ్యం పై పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా విద్యార్థులతో 50 శాంపిల్స్ సేకరించి భూసార పరీక్ష కిట్ ద్వారా కళాశాలలో పరీక్ష చేయించి ఫలితాలు వారికి తెలియచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, కళాశాల వైస్ ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వ్యవసాయ విస్తరణ అధికారులు డి. రాజేందర్, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ అధికారులు మున్సిపల్ కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు.

## విద్యార్థులు గొడవల జోలికి పోకుండా క్రమశిక్షణతో ఉండాలి

- ఎస్సై రమేష్ బాబు
- బస్టాండ్ సెంటర్లో విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై



నెల్లికుదురు ఫిబ్రవరి19 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు గొడవల జోలికి పోకుండా క్రమశిక్షణ ఉండాలని ఎస్ఐ రమేష్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో విద్యార్థులకు స్థాయికి మించి స్నేహాలను పెంచుకోవద్దనిచదువుపై దృష్టి పెట్టాలనివిద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిష్టానుసారంగా దుస్తులు ధరించ వద్దని, నీటిగా జుట్టు కత్తిరించుకోవాలని, పాఠశాలకు కళాశాలకు వచ్చి, తిరిగి ఇంటికి వెళ్లిపోవాలి కానీ బస్టాండ్లలో చెడు స్నేహాలు చేసికాలక్షేపాలు చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రవీందర్(బుల్లెట్), మస్కపురి యాకన్నా, రాకేష్, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రాబోయే బడ్జెట్‌లో

# విద్యకు 20 శాతం బడ్జెట్ కేటాయించాలి




జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం రాబోయే బడ్జెట్ లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని అపుడే వారిది ప్రజాపాలన అవుతుందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు, విద్యావేత్త ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. గురువారం ఉదయం జనగామ జిల్లా కేంద్రం లో స్థానిక స్కాలర్స్ పాఠశాల గ్రౌండ్ లో సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థి గర్జన బహిరంగ సభ లో ఆయన ఆన్ లైన్ లో విద్యార్థునులను ఉద్దేశించి ప్రశశీగించారు, ఈ సమావేశానికి సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది సాదిక్ అలీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ కొఠారి కమిషన్ విద్యకు 30 శాతం మొత్తం బడ్జెట్ లో కేటాయించాలని చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 75 ఏళ్ళు గా పట్టించుకోకుండా ప్రజలను మోసం చేసుకుంటూ వచ్చాయాని ఇప్పుడు పౌర సమాజం గట్టిగా ప్రశ్నిస్తే ఏదో 2 నుండి 3 శాతం నిధులు విద్యా రంగానికి పెంచుతూ తాము విద్యా రంగానికి పెద్దపీఠ వేస్తున్నామని చెప్పడం సబబు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యఅతిధి గా పాల్గొన్న విద్యా పరిరక్షణ రాష్ట్ర నాయకులు ఏ నర్సింహా రెడ్డి మాట్లాడు తూ విద్యా రంగానికి బడ్జెట్ అతి తక్కువ కేటాయించడం చాలా దుర్మార్గమైన విశయం గా అభివర్ణించారు. పాలకులకు విద్యార్థులే బుద్ది చెప్పాలని ఆయన కోరారు. తాను 50 ఏండ్లు గా ప్రభుత్వంవిద్యా విధాన నిర్ణయాల విశయం ప్రత్యక్షం గా పరోక్షంగా గా సాక్షి గా వున్నానని అయితే ఏ ప్రభుత్వం కూడ విద్యా రంగానికి ఎక్కువ నిధులు ఇచ్చిన దఖాలాలు లేవని రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి గర్జన సభను ఉద్దేశించి జనగామ మాజీ శాసన సభ్యులు సి హెచ్ రాజా రెడ్డి మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యత ను నేటి పాలకులు గుర్తుంచడం లో విఫలం అయ్యారని ఇప్పటికైనా గుర్తుంచి విద్యకు 20 శాతం బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థి గర్జన సభ ఎదో నామ మాత్రం గా జరగడం లేదని, ఒక వేల విద్య కు ఈ సారి తక్కువ నిధులు కేటాయిస్తే జనగామ నుంచే విద్యా పరిరక్షణ ఉద్యమం తీవ్ర రూపం తాళస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సభకు అధ్యక్షత వహించిన సాదిక్ అలీ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయక ముందు తాము పౌర సమాజం తరపున భారత్ జోడో యాత్ర లో రాహుల్ గాంధీ తాము తెలంగాణ లో అధికారం లో వస్తే విద్య కు, వైద్యా నికి అత్యధిక నిధులు ఇస్తామని చెప్పి ఇప్పుడు మొండి చేయి చూపడం సబబు కాదని, తాము ఈ సారి బడ్జెట్ లో విద్య కు 20 శాతం నిధులు కేటాయించక పోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని ఆయన తెలిపారు. విద్యా గర్జన కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్పించాలని ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. సమావేశం లో జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళం పల్లి రాజు,డాక్టర్ రాజమౌళి, జరసం బాద్యులు జి కృష్ణ , ఏకశిల ప్రిన్సిపాల్ నళిని పలు విద్యాసంస్థ ల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, వేల సంఖ్య లో విద్యార్తిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి పంటలకు అగ్గి తెగులు ముప్పు

## – భీమదేవరపల్లిలో వరి పొలాల పరిశీలన



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్ సూర్య): ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారులు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రబీ సీజన్‌లో సాగుచేస్తున్న వరి పంటలను పరిశీలించారు. పరిశీలనలో పలు పొలాల్లో వరి అగ్గి తెగులు (బ్లాస్ట్) విపరీతంగా సోకినట్లు గుర్తించారు. రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గి, పగటిపూట అధిక వేడి ఉండడం వల్ల తెగులు వేగంగా వ్యాపించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. సమీపంలోని ఇతర వరి పొలాలకు కూడా వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నట్లు తెలిపారు. నివారణ చర్యలుగా ట్రైసైక్లోజోల్ 0.6 మి.లి/లీటర్ లేదా గలీలియో సెన్సా వంటి శిలీంద్రనాశినులను 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు. నత్రజని ఎరువులను అధికంగా వాడకూడదని, తెగులు తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలని, విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకట్ రెడ్డి, డా. రాములు, డా. గోన్య నాయక్, డా. మధు, డా. భార్గవి, డా. పద్మజ, మండల వ్యవసాయ అధికారి పద్మ, ఏఈఓ నాగరాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# విహార యాత్రతో విజ్ఞానం





దేవరుప్పుల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థుల విహార యాత్రలు కేవలం సరదా కోసం మాత్రమే కాకుండా, తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించి జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయని ఉపాధ్యాయులు కే. లలిత కే. భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని బస్ స్టాప్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విహార యాత్రలో భాగంగా నాగార్జున కొండ మ్యూజియం నందికొండ నాగార్జునసాగర్ ను సందర్శించారని వారు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని మాత్రమే ఇవ్వకుండా క్షేత్ర సందర్శన ద్వారా ప్రత్యక్ష అనుభవంతో ఎక్కువ విజ్ఞానాన్ని పొందుతారని, చారిత్రక గుర్తింపు కలిగిన ప్రదేశాల సందర్శనతో విద్యార్థులకు విజ్ఞానం, నైపుణ్యతను పెంపొందించవచ్చని అన్నారు. అక్కడ విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సహంగా అహ్లాదకరమైన వాతావరణంలో గుర్తింపు కలిగి ప్రదేశాలను ప్రత్యేక్షంగా చూసి వాటి చరిత్రను తెలుసుకొని, విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారని వారు అన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడమని ప్రతిజ్ఞ





దేవరుప్పుల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఎస్ఐ ఊర సృజన్ కుమార్ వినూత్న కార్యక్రమం చేపట్టారు. స్థానిక వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న కాలనీవాసుల వద్దకు వెళ్లిన ఎస్ఐ వారిలో మార్పు తెచ్చే ప్రయత్నం చేశారు. ఇకపై సంబంధిత అధికారుల అనుమతి లేనిదే ఇసుక రవాణా చేయబోమని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే పోలీసులకు సమాచారం అందిస్తామని కాలనీవాసులతో ప్రతిజ్ఞ చేయించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# చెస్ ఛాంపియన్ బండారి సాత్వికను అభినందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన బండారి రాములు కుమార్తె సాత్విక జనగామ జిల్లా చెస్ ఛాంపియన్ పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా చిన్నారిని అభినంధించి మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పెద్దమడూరు సర్పంచ్ పానుగంటి గిరి ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్ దిగోజు కిషోర్ కుమార్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న టిజి సెట్ గురుకుల ప్రవేశ పరీక్ష



నర్సంపేట, ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్ : 2026--27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ గురుకులాల్లో ఐదవ తరగతి ఎంటన్స్ టెస్ట్ మరియు 6వ తరగతి ఉన్న బ్యాక్లాగ్ సీట్ల భర్తీకి నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఈ నెల 22 ఆదివారం రోజు నిర్వహించ బడుతుందని ఎంట్రన్స్ మండల కేంద్రం అయిన నర్సంపేట , వల్లభ్ నగర్,లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సంగేపు కుమారస్వామి ఒక ప్రకటన లోతెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ప్రవేశ పత్రాలు,బ్లాక్ బాల్ పాయింట్ పెన్, వాటర్ బాటిల్ మరియు ఇతర అవసరమైనవి వెంట తీసుకురావాలని సూచించారు.

# వంగర గురుకులంలో సైన్స్ టాలెంట్ టెస్ట్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్ సూర్య): జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గురువారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వంగరలోని పివి రంగారావు రెసిడెన్షియల్ బాలికల గురుకుల విద్యాలయంలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పదో తరగతి చదువుతున్న 71 మంది విద్యార్థినులు పరీక్షలో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన తొలి పది మందికి డిక్షనరీలను ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా చేతుల మీదుగా బహుమతులుగా అందజేశారు. మండల టాపర్ తమ విద్యాలయం నుంచే రావాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచిస్తూ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనానికి తీర్మానం చేయండి



దామెర (మేజర్‌న్యూస్) సూర్య : మండలంలోని తక్కల్లపాడు గ్రామపంచాయతీ పాలకవర్గానికి మరియు పంచాయతీ సెక్రెటరీకి మహిళా సంఘం యొక్క భవనానికి తీర్మానం చేయాలని మహిళా సమాఖ్య సభ్యులు కోరారు. ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనం వెనుక భాగంలోరెండువందల గజాలు సరిపోతాయని అధికారులు తెలిపారని, మాజీ ఎమ్మెల్యే సమయంలో అంగన్వాడీ వెనుక భాగాన్నే సూచించారని అప్పుడు తీర్మానం కూడా జరిగిందని మహిళా సమాఖ్య సభ్యులు తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామంలో తీర్మానాలు జరిగాయని తక్కలపాడు గ్రామానికి ఎందుకు తీర్మానం చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.మహిళా సంఘం భవనం తీర్మానం చేయడానికి రాజకీయాలు తగదని పేర్కొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న నలుగురిపై కేసు నమోదు

### - మూడు ట్రాక్టర్లను సీజ్ చేసిన ఎస్ఐ రమేష్ బాబు




నెల్లికుదురు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) అక్రమఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవుఅని ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి ఆకేరువాగు నుండి ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా దొంగతనంగా తీసుకపోతున్నారని సమాచారం మేరకు వెళ్లి చెక్ చేయగా అనుమతి లేని 3 ట్రాక్టర్లను సీజ్ చేశామని, ట్రాక్టర్ డ్రైవర్ ఓనర్లు 4 గురి పై కేసు నమోదు తుప్పతురి రాజు,ఐతే మురళి,మాదాసు రవి,దాసరి ప్రకాష్ వ్యక్తులపై కేసు నమోదు చేశామని అన్నారు, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను నడిపినట్లు ఐతే వారిపై చట్టపరంగా చర్య తప్పవని హెచ్చరించారు

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



కేసముద్రం,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ లోని శివాజీ మహారాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని చత్రపతి శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ అని కొనియా డారు.శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పదవ వార్డ్ కౌన్సిలర్ మేకలశారద సురేష్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి కనుకుల రాంబాబు, ఎలగలబోయిన అనిల్, మాసాడి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్, సముద్రాల మహేష్, కమటం స్వామి, నారబోయిన రమేష్ , కసిరబోయినకుమార్, దేవేందర్,గూబ శ్రీకాంత్, రుద్ర సందీప్, సునీల్ యాదవ్, సట్ల అనూన్, శివ, కార్తీక్ రెడ్డి, కోడి కుమార్, తోట భరత్, శ్రీనివాస చారి, సందీప్ చారి,యాసీన్ , సాదిక్, ఆరిఫ్, అయుబ్ పాల్గొన్నారు.

## రాసమల్ల రాములును పరామర్శించిన సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్



గూడూరు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పంచాయితీ పరిధిలోని చంద్రుగూడనికి చెందిన రాసమల్ల రాములు ఇటీవల తన కాళ్ళకి సర్జరీ చేయించుకొని ఇంటి వద్ద ట్రీట్మెంట్ తీసుకుండడంతో గురువారం రోజున మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్ వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆత్మస్థైర్యాన్ని కల్పించారు, ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి గూడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చంటి స్వామి, వార్డు సభ్యులు ఇనుముల యాకంభ్రం,గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్. మనోజ్. వినయ్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు శిక్షణ శిబిరం

### - ఖానాపూరం మండలం సర్పంచుల సమావేశంల మాట్లాడుతున్న సర్పంచ్ అచ్యుతం





ఖానాపురం ఫిబ్రవరి 19,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపురం మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ శిబిరంలో సర్పంచుల అవగాహన సదస్సులో గ్రామపంచాయతీ చట్టాలు మరియు హక్కుల గురించి ప్రసంగిస్తున్న అశోక్ నగర్ గ్రామ సర్పంచ్ జాడి అచ్యుత్ ఈ కార్యక్రమంలో ఖానాపురం మండలం మరియు వరంగల్ జిల్లాలో ని నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు పాల్గొన్నారు

## వెన్నం కుటుంబాన్ని పరమార్శించిన దళిత జర్నలిస్టులు



గార్ల, 19 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి చెందిన ప్రసిద్దులు, ప్రముఖ జన నాయకులు శ్రీ వెన్నం రాఘవేంద్రా రెడ్డి 11 ఫిబ్రవరి 2026న, కనుమూసిన విషాద సంఘటన సర్వత్రా.. తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దళిత జర్నలిస్ట్ ల సంఘం జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్, దళిత రత్న అవార్డు గ్రహీత కామ సంజీవరావు, జర్నలిస్ట్ లు నాయకులు సిరిపంగి నాగేశ్వరరావు, యాకాంబ్రం, శ్రీనివాస్, శ్రీకాంత్, సుధాకర్, తదితరులు గురువారం స్వయంగా అక్కడికి చేరుకొని, మృతుని చిత్ర పటానికి పూలు వేసి, కుమారులైన బిగ్ టీవీ చర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి, టీపీసీసీ వెన్నం శ్రీకాంత్ రెడ్డిని కలిసి, పరామర్శించారు.

## ఎంపీపీఎస్ కల్వలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం...



కేసముద్రం,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఎంఈఓ గా సంకెపల్లి హిత్విక, పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా కడారి మేఘన వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి అత్యుత్తమైనదని,ప్రతి వృత్తిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి అని,భావి భారత పౌరులైన విద్యార్థులంద రూ బాగా కష్టపడి చదివి వివిధ రంగాల్లో స్థిరప డాలని,మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు గోపి,స్వరూప,హరికృష్ణ, కృష్ణ, శ్రీదేవి ,మోహనకృష్ణ దీప, షహనాబి పాల్గొన్నారు.

# అన్ని మతాల ప్రజలు ఒకే కుటుంబంలా ఉండాలి

- గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ
- మసీదుకు సైరన్ బహుకరించిన సర్పంచ్ భాగ్యమ్మ
- మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్‌కు, ఉపసర్పంచ్ కు శాలువాతో సన్మానం



కొత్తగూడ ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామంలో అన్ని మతాల ప్రజలు ఒకే కుటుంబంలా ఉండాలనీ కొత్తగూడ గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ అన్నారు. గురువారం రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులు ఆచరించే ఉపవాస దీక్షలకు సమయ అలర్ట్ అందించాలనే సదుద్దేశంతో కొత్తగూడ మండల కేంద్రంలోని మజీద్ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మత పెద్దల సమక్షంలో మల్లెల భాగ్యమ్మ కొత్తగూడ మజీద్‌కు సైరాన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా మల్లెల భాగ్యమ్మ మాట్లాడుతూ...రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రతిరోజూ ఉదయం సహరి సమయానికి మేల్కొనడం, సాయంత్రం ఇఫ్తార్ సమయంలో ఉపవాసం విరమించడం జరుగుతుందని, ఆ వేళలను సరిగ్గా గుర్తు చేసేందుకు ఈ సైరన్ ఎంతో ఉపయోగపడుతుందని సైరన్ ద్వారా సమయపాలన సులభతరం అవుతుందని రంజాన్ మాసం సహనం, దానధర్మం, మానవత్వానికి ప్రతీక. మన గ్రామంలో కులమతాలకు అతీతంగా అందరూ ఒక కుటుంబంలా ఉండాలి. ఒకరి పండుగలో మరొకరు భాగస్వాములు కావడమే నిజమైన ఐక్యత అని అన్నారు. అనంతరం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ మల్లెల భాగ్యమ్మను , ఉపసర్పంచ్ కంగాల రాజశేఖర్ కు శాలువాతో సత్కారించి ముస్లిం సోదరుల అవసరాన్ని గుర్తించి సైరన్ బహుకరించడం అభినందనీయం. మతభేదాలు లేకుండా అందరినీ కలుపుకొని పనిచేస్తున్న సర్పంచ్‌కు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీద్ కమిటీ అధ్యక్షులు అజ్మీర్,మత గురువు ముద్దసిర్,మతపెద్దలు యాకుబ్ పాషా లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్,సద్దాం,బిరుదు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 19. బయ్యారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు నలమాస మమత నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును మాజీ సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం గృహప్రవేశం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అన్నారు. ఇల్లు ఒక కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఎమ్మెల్యే వెంట తహశీల్దార్ నాగరాజు,తిరుమల ప్రభాకర్ రెడ్డి,చెరుకుపల్లి నర్సయ్య, పగడాల శ్రీనివాస్,తమ్మిశెట్టి వెంకటపతి, నాశబోయిన గణేష్, సుమన్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



తరిగొప్పుల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల వ్యాప్తంగా 396 వ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు దానిలో భాగంగా తడి గొప్పల మండల కేంద్రంలోని శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజున చత్రపతి శివాజీ జయంతి వేడుకలు పురస్కరించుకొని మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి సేవలను కొనియాడుతూ ప్రతి ఒక్క యువత ముందుకు వచ్చి శివాజీ స్ఫూర్తిని యువకులంతా నర నరాల్లో ఇమిడింప చేసుకుని ధర్మామైవు ప్రతి ఒక్కరూ నడవాలని ఉత్సవ కమిటీ సూచించారు ఈ కార్యక్రమంలో జాగిరి భాను శ్రీనాథ్ సాయికృష్ణ నితిన్ వివేక్ ముకేశ్ చౌదరి హరీష్ హరిప్రసాద్ రాకేష్ వివిధ గ్రామాల శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు

### - మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి



నల్లబెల్లి ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఆవిర్భ వించిన నెల ముస్లిం సోదరులకు అతి పెద్ద పండుగ పవిత్రమైన రంజాన్ పర్వదిన ప్రారంభోత్సవం శుభ సందర్భంగా,కఠోర మైన ఉపవాసాలతో ప్రత్యేక ప్రార్థనలతో ఆ అల్లాహ్ ముస్లిం సోదర సోదరీమణుల జీవితాల్లో కష్టనష్టాలు తొలగి పోవాలని, ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని ఆ అల్లాహ్ మీకు ప్రసాదించాలని, శాంతి శ్రేయస్సుతో మీ ఆశలు, ఆశయాలు నెరవేరాలని, ఆకాంక్షిస్తూ ఈ పవిత్ర మాసం మీ జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని మీరు చేసే ప్రతి పని సులభంగా పూర్తి కావాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు యావత్ ముస్లిం ప్రజానీకానికి రంజాన్ పండుగ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు





నల్లబెల్లి, ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్, నల్లబెల్లి మండలం కొండైల్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు మామిళ్ళ సురేష్ గారి కుమారులు లిరియాన్స్ రెడ్డి - లియాన్స్ రెడ్డి లిమొదటి సంవత్సరం పుట్టినరోజు వేడుకలకు నల్ల బెల్లి మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి హాజరై పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొలగని రామరావు,మామిళ్ళ చిన్న మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు మామిళ్ళ మోహన్ రెడ్డి,మోర్తాల రామరావు,మాజీ సొసైటీ డైరెక్టర్. కొనకటి వీర మల్లు గోనె వీర స్వామి, కొనకటి లింగ రెడ్డి, ఊరటి నరేష్, వక్కల తిరుపతి లతో పాటు గ్రామ పార్టీ నాయకులు చిన్నారులను ఆశీర్వదించారు.

## జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో నల్లబెల్లి విద్యార్థిని ఉడుత నమృత



నల్లబెల్లి ఫిబ్రవరి 19 సూర్య మేజర్ న్యూస్. ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో నల్లబెల్లి ఉన్నత పాఠశాల నుంచి ఉడుత నమృత ప్రతిభను చూపి కన్సోలేషన్ బహుమతిని గెలుచుకున్నారు. జిల్లా స్థాయిలో 44 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో ఉడుత నమృత నాలుగవ స్థానంలో నిలిచి కన్సోలేషన్ బహుమతిని గెలుపొందారు. విద్యార్థినికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చా వసంత గారు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియపరిచారు.

# ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం




నడికూడ, ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్ సూర్య : నడికూడ మండలం ముస్తాలపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్"పథకంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పందన ఎన్జీవో స్పందన పాల్గొని రైతులను ఉద్దేశించి రైతులు తప్పకుండా తమకున్న భూమిలో మొదటగా కొంతవరకైనా ఎలాంటి ఎరువులు పురుగుమందులు వాడకుండా కేవలము సహజ సిద్ధ పద్ధతిలో మాత్రమే పంటలు వేసి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించడం జరిగింది.రసాయనాల వినియోగం లేకుండా పంటలు పండించడం,స్థానిక గోమయం, గోమూత్రం వినియోగం, జీవామృతం, ఘనజీవా మృతము, బీజామృతం వాడకము, మల్చింగ్ – నేలతడిని కాపాడటం,మిశ్రమ పంటలు మరియు అంతర పంటలు వేసుకోవడం వంటివి ఈ సహజ సిద్ధ వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశము.గతంలో పశువుల ఎరువు,చెరువు మట్టి,గొర్రెల మందలను పొలంలో తిప్పడం ద్వారా రైతులు తమ పొలాలకు ఎరువులను అందించేవారని తెలపడం జరిగింది ఈ కాలంలో వివిధ రకాల పంటలపై విచ్చలవిడిగా ఎరువులు,రసాయనాలను వాడడం వల్ల దాని ప్రభావం మానవాళి ఆరోగ్యం పై పడటంతో పాటు నేల సారవంతము కూడా క్రమేణ క్షీణిస్తుంది.అదేవిధంగా ఈ గ్రామంలో సహజ సిద్ధ పద్ధతిలో జీవామృతం, బీజామృతము తయారు చేసే బి. ఆర్. సి సెంటర్ ను రైతులతో కలిసి సందర్శించడం జరిగింది. మరియు సహజసిద్ధ పద్ధతిలో సాగు చేసేటటువంటి వరి పొలాలను కూడా రైతులతో పాటు కలిసి సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోరిక.జైసింగ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు జనగం ప్రదీప్,మాదారపు రామకృష్ణ , స్పందన ఎన్జీవో రిప్రజెంటేటివ్ దేవేందర్ రెడ్డి మరియు రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

# పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 19. బయ్యారం మండలంలో కొత్తపేట పంచాయతీ కార్యాలయంలో ఎంపిడిఓ దీపిక అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ తో పాటు ఇండ్ల పత్రాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులమీదుగా ప్రభుత్వం పేదల సొంతఇంటి కల సాకారంచేసే దిశగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద (ఐటిడిఏ) ద్వారా మంజూరైన 82 ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం ప్రజల జీవితాలలో వెలుగు నింపే కార్యక్రమం.ప్రతి అర్హుడికి గృహసౌకర్యం అందించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఆయన ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గంధంపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాన్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరై ఆశీర్వదించారు.ఎమ్మెల్యే,సర్పంచ్ లను మహమ్మద్ ఖాన్ కుటుంబ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు,ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు,సీఐ రవీందర్,ఎస్ఐ తిరుపతి,దార రఘుపతి,కొండ సంతోష్ పుల్లయ్య పెనుగొండ, లబ్ధిదారులు, పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

# బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభ చాటిన జనగామ వాసులు

జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్): జనగామలోని స్వామి జిమ్ సెంటర్‌లో ట్రైనర్ స్వామి గారి కఠినమైన శిక్షణ, క్రమశిక్షణ, అంకితభావం వల్ల ఆయన శిష్యులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక “మిస్టర్ తెలంగాణ” బాడీ బిల్డింగ్ పోటీల్లో జిమ్ శిష్యులు పలు విభాగాల్లో మెరుగైన స్థానాలు సాధించారు.జూనియర్ బాడీ బిల్డింగ్ (60–70 కేజీల విభాగం)లో ఎం. ధనుష్ 2వ స్థానం సాధించి తన పట్టుదల, కఠోర సాధనకు తగిన ఫలితం అందుకున్నారు. అదే విభాగంలో రాబర్ట్ రోషన్ 3వ స్థానం కైవసం చేసుకుని అద్భుతమైన ఫిజిక్‌తో ఆకట్టుకున్నారు. సీనియర్ బాడీ బిల్డింగ్ (50–60 కేజీల విభాగం)లో వేణుగోపాల్ 3వ స్థానం సాధించి అనుభవం, నిరంతర సాధనకు ప్రతీకగా నిలిచారు.ఈ విజయాలు గురువు మార్గదర్శకత్వం, శిష్యుల కష్టపడి చేసిన సాధన, లక్ష్యంపై అచంచల నమ్మకం ఫలితమని ట్రైనర్ స్వామి తెలిపారు. విజేతలను స్వామి జిమ్ సెంటర్‌లో జిమ్ ట్రైనర్ స్వామితోపాటు మాజీ ఎంపీపీ రాజుగారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాజుగారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఛాంపియన్లను తయారు చేసి జనగామ బిడ్డగా పౌరుషం చూపించి తెలంగాణ కు జాతీయ స్థాయిలో ఖ్యాతి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## రంగయ్యపల్లిలో శివాజీ విగ్రహ భూమిపూజ



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహ స్థాపనకు గురువారం భూమిపూజ చేశారు. ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధర్మరక్షణకు ప్రతీకగా నిలిచారని, ప్రతి ఇంట్లో ఒక శివాజీ ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్, సర్పంచ్ మండల రజిని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరి 19. బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకురాలు గుర్రం అన్నపూర్ణ కుమారుడు కళ్యాణ్ కాలేయ సంబందిత వ్యాధితో గత నెల 26 మృతిచెందారు.గురువారం కొత్తపేట గ్రామపంచాయతీలో అన్నపూర్ణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు.ఎమ్మెల్యే రాకతో అన్నపూర్ణ కన్నీటిపర్యంతం అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అండగా ఉంటామని,ధైర్యంగా ఉండాలని తన ప్రగడసానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు భూక్యా ప్రవీణ్ నాయక్,సపవత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావుకు ఘన సన్మానం



కేసముద్రం,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ నూతన, తొలి వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు ను మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు, లచ్చిరామ్ నాయక్ తండ కు చెందిన పలువురు యువకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ మహేష్,బోడ రమేష్,బానోత్ రమేష్, భూక్య అరుణ్,బానోత్ నరేష్,అఖిల్,అజ్మీర యాకుబ్,చింటూ,బానోత్ సురేష్,లక్ష్మణ్,రాజు, భూక్య సాయి, మోహన్, నితిన్,సంతోష్ తదితరులు ఉన్నారు.

# చత్రపతి శివాజీ పోరాటం స్ఫూర్తిదాయకం

- పెద్దముప్పారం అన్నదాత యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ
- గ్రామ సర్పంచ్ కందిమల్ల భరత్ బాబు
- ఎస్సై పిల్లల రాజు
- మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి



దంతాలపల్లి,ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): చత్రపతి శివాజీ పోరాటం స్ఫూర్తిదాయకమని పెద్దముప్పారం గ్రామ సర్పంచ్ కందిమల్ల భరత్ బాబు అన్నారు.గురువారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం నుండి గ్రామస్తులతో భారీ ర్యాలీగా బయలుదేరి ఉప్పల బజారులో అన్నదాత యూత్ ఆధ్వర్యంలో నిర్మించిన చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భరత్ బాబు, ఎస్సై పిల్లల రాజు మాట్లాడుతూ అణచివేతకు గురవుతున్న ప్రజలకు అండగా నిలిచిన వీరుడని కొనియాడారు.మహిళలను గౌరవించి హిందూ ధర్మ రక్షణకు పాటుపడిన మహనీయుడని,హిందూ మత ఐక్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని, ఐక్యమత్యంతో హిందువులు ఉండాలని కోరారని, ఆయనను మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి,స్థానిక ఎస్సై పిల్లల రాజు,అన్నదాత యూత్ అధ్యక్షుడు కొండ లింగముల్లు,కార్య నిర్వహణ అధ్యక్షుడు సేగ్గం లింగయ్య, ఉపాధ్యక్షుడు గునగంటి లింగయ్య,ప్రధాన కార్యదర్శి సెగ్గం లింగయ్య, కోశాదికారి ఉంద్రాతి మహేష్,ప్రచార కార్యదర్శి కొండ రాజశేఖర్,జాయింట్ కార్యదర్శి ఉడుగుల కుమార్,బిజెపి జిల్లా నాయకుడు చీకటి మహేష్ గౌడ్, ధర్మారవు వెంకన్న, మండల అధ్యక్షుడు గుండగాని భరత్ కుమార్,మండల నాయకుడు పొలంపల్లి రమణ శర్మ,గోడిశాల సంజీవ రావు,ఉడుగుల లింగయ్య,ఉడుగుల ఐలేష్,మార్త నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ లో ఘనంగా శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు నిర్వహణ




మహబూబాబాద్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో హనుమంతరావు స్థూపం యువత ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా ధర్మ జాగరణ జిల్లా ప్రభారి రాణా శంకర్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ యోధుడు మాత్రమే కాకుండా ధర్మరక్షకుడు, ప్రజల పాలకుడు అని అన్నారు. ఆయన పాలనలో మహిళలకు గౌరవం, రైతులకు రక్షణ, ప్రజలకు న్యాయం లభించాయని పేర్కొన్నారు. దేశభక్తి, సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కత్తుల జ్ఞానేశ్వర్, రాణా శంకర్, కత్తుల రేణుక, బొడ్డుపల్లి ప్రవీణ్, నల్ల కిరణ్, వెనమల సందీప్, పల్లె సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సాయినగర్‌లో గ్రామీణ కృషి అనుభవం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్ సూర్య): ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులు క్షేత్రస్థాయిలో అనుభవం సంపాదించేందుకు సాయినగర్‌లో గురువారం 'గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం'ను ప్రారంభించారు. విద్యా సంవత్సరంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతులతో మమేకమై సంప్రదాయ సాగు పద్ధతులు, ఆధునిక సాంకేతికతలపై అవగాహన పెంపొందించుకోనున్నారు. గ్రామ సర్పంచ్ మేకల వెంకన్న మాట్లాడుతూ గ్రామీణ జీవన విధానాన్ని సమగ్రంగా అర్థం చేసుకునే దిశగా విద్యార్థులు కృషి చేయడం అభినందనీయమన్నారు. రైతులకు శాస్త్రీయ సలహాలు అందిస్తూ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు..




కేసముద్రం,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంఘం మండల అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ..చత్రపతి శివాజీ కేవలం ఒక వీర యోధుడు మాత్రమే కాదని, ప్రజల కోసం జీవించిన మహా నాయకుడు అని,ఆయన పరాక్రమం,వ్యూహాత్మక నైపుణ్యం భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమల భాస్కర్ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- బూర్గుల ఫౌండేషన్ వ్యవస్థాపకులు విజయ కమలాకర్



కొడకండ్ల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలంలోని మొండ్రాయి కి చెందిన బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ విజయ కమలాకర్ డిచ్ పల్లి మండలంలోని బర్దిపూర్ కు చెందిన ఆశ వర్కర్ నీరడి సరిత మార్టిన్ (38) ఇటీవల క్యాన్సర్ తో పోరాడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని బూర్గుల ఫౌండేషన్ సహకారంతో ఆ బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతి చెందిన ఆశ వర్కర్ తన భర్తను ఇదివరకే కోల్పోయారు. ఆమె మరణంతో అనాథలైన పిల్లల దీనస్థితినీ చూడలేక మానవతా దృక్పథంతో చలించిపోయి బూర్గుల ఫౌండేషన్ వ్యవస్థాపకులు విజయ కమలాకర్ అందించిన ఆర్థిక సహాయాన్ని బూర్గుల రామ్మూర్తి బాధిత కుటుంబానికి అందజేశారు. దీంతో పలువురు గ్రామస్తులు బూర్గుల ఫౌండేషన్ వ్యవస్థాపకులకు ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు.

# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

- కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య



కొత్తగూడ ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్ (సూర్య) బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్ మెంట్ డైరక్టర్ చల్లా నారాయణ రెడ్డి లు కొనియాడారు. సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలలో భాగంగా మండలం లోని కొత్తపల్లి గ్రామం లో ఉపసర్పంచ్ గుగులోత్ సుగుణ వీరస్వామి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించి అన్నదానం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గిరిజన బిడ్డలైన బంజారాల సామాజిక, ఆధ్యాత్మిక ఐక్యత ధార్మిక జీవనం కోసం ఆ మహనీయుడు చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.మహిళలు, పీడిత వర్గాల సామాజిక సమానత్వం కోసం సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి భావితరాలకు ఆచరణీయమని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలలో స్థానిక సర్పంచ్ మల్లెల సందీప్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్,ముస్మి సర్పంచ్ బానోత్ దేవేందర్,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు యాదగిరి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మోడల్ సోలార్ విలేజ్


**– కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంతో సకల సౌకర్యాల ఏర్పాట్లు**

**– పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో సోలార్ కనెక్షన్ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి**





ఆత్మకూరు ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం హనుమకొండ జిల్లాలో ఆత్మకూర్ గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా ఎంపికైన సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ లతో కలిసి హనుమకొండ డిసిసి అధ్యక్షులు మరియు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని లబ్ది దారుల ఇంటి మీద ఏర్పాటు చేసిన సోలార్ పానెల్స్ ను పరిశీలించారులి కార్యక్రమంలో గ్రామ సర్పంచి పర్వతగిరి మహేశ్వరి– రాజు పాల్గొన్నారు. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేసిన కుటుంబాన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు తెలిపారు తెలంగాణలోని నమూనా సౌర గ్రామం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధి మరియు నెట్–జీరో దిశగా మార్చడానికి రూపొందించిన ఒక వినూత్న కార్యక్రమం అని ఇనుగాల వెంకటరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి దీని పరిధిని మరియు నిధులను మంజూరు చేసిందన్నారు. గ్రామాలను సౌరశక్తి ద్వారా స్వయం సమృద్ధి గల శక్తి కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని నమూనా సౌర గ్రామం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధి మరియు నెట్–జీరో దిశగా మార్చడానికి రూపొందించిన ఒక వినూత్న కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో బాగంగా హన్మకొండ జిల్లాలోని ఆత్మకూర్ గ్రామం నమూనా సౌర గ్రామంగా ఎంపికైంది అని వివరించారు. ఈ ప్రాజెక్టును టీజీరెడ్కో (తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ) ద్వారా అమలు చేస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ విలేజ్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో భాగంగా ఆత్మకూరు ఎంపికైందని అన్నారు. ఈ గ్రామంలో 1,825 నివాస విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. మొదటి విడతలో 1171 గృహజ్యోతి సర్వీసులకు ఒక్కో ఇంటిపై 2 కిలోవాట్ల సోలార్ యూనిట్ ల ఏర్పాటు మరియు 468 వ్యవసాయ పంప్‌సెట్‌లకు 7.5 కిలోవాట్ల సోలార్ యూనిట్లను అమరుస్తారని తెలిపారు. దీనికి అయ్యే సుమారు రూ.48.35 కోట్ల వ్యయాన్ని ( ఎం ఎన్ ఆర్ ఇ సబ్సిడీ పోను) రాష్ట్ర ప్రభుత్వమే భరించి, ఉచితంగా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ గ్రామంలోని గృహాలు, ప్రభుత్వ భవనాలు మరియు వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఛార్జీల భారం తగ్గడమే కాకుండా, మిగులు విద్యుత్తును అమ్మి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎంపిక చేసిన ప్రతి ఇంటికి 2 కిలోవాట్ల( కె డబ్ల్యూ) సామర్థ్యం గల సోలార్ యూనిట్‌ను అందించి గృహ అవసరాలకు మించి ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్‌ను నెట్ మీటర్ల ద్వారా తిరిగి గ్రిడ్‌కు పంపుతారు, దీని ద్వారా నివాస వినియోగదారులు అదనపు ఆదాయాన్ని పొందుతారని తెలిపారు. గ్రామంలోని 468 వ్యవసాయ పంపు సెట్లకు కూడా సౌర విద్యుత్ సౌకర్యం కల్పిస్తారని, ప్రతి పంపు సెట్‌కు 7.5 కిలోవాట్ల (కె డబ్ల్యూ) సోలార్ యూనిట్‌ను అమర్చుతారు అన్నారు. వ్యవసాయ అవసరాలకు మించి ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్‌ను నెట్ మీటర్ల ద్వారా గ్రిడ్‌కు పంపడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది అని వివరించారు. నివాస గృహాలకు మరియు వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ యూనిట్లను పూర్తిగా ఉచితంగా అందిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎన్. జగన్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో ఎం. శ్రీనివాస రెడ్డి, విద్యుత్ అధికారులు ,పరకాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి రాల వాసు, ప్రచార కార్యదర్శి అల్వాల రవి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ సేవా దళ్ నియోజకవర్గ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్, సమన్వయ సభ్యులు రేవూరి జలంధర్ రెడ్డి, ఆత్మకూరు వార్డు సభ్యులు మరియు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, భయ్యా ,నరేష్ గుండెబోయిన శ్యామ్, దొంక దువ్వ రాజయ్య, కార్యకర్తలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గూడూరులో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి మహారాజ్ వేడుకలు



గూడూరు ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హిందువులంతా కలిసి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహంతో భారీగా హిందూ మిత్రులతో కలిసి శివాజీ జయంతి యాత్రను గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలు నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పింగళి శ్రీనివాస్ గూడూరు మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,గూడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చంటి స్వామి,శివాజీ యువసేన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వరాజ స్థాపన కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకం

**– ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు**



దేవరుప్పుల ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): మహారాష్ట్ర మహావీరుడు, హిందవ ధర్మ రక్షకుడు, స్వరాజ్య స్థాపకుడు అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా దేవరుప్పుల మండలంలోని కోలుకొండ రామచంద్రపురం లలో ర్యాలీ నిర్వహించి చారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గుండెకారి సోమయ్య ,మండల అధ్యక్షుడు కౌడగాని ప్రభాకర్, గ్రామ అధ్యక్షులు కౌడగాని కృష్ణమూర్తి ,ఉపాధ్యక్షులు, గుండె కా రి లక్ష్మయ్య, కార్యదర్శి ,మారుజోడు శోభన్ బాబు ,ముఖ్య అతిథి రామచంద్రపురం ,గ్రామ సర్పంచ్ ,క్కైరిక ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లు,అనిత శ్రీనివాస్ కుర్నాల రవి ,మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచి, పరిపాలనలో న్యాయం, ప్రజాహితం, స్వాభిమానాన్ని ప్రధానంగా నిలబెట్టిన మహానేత అని వారు పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే స్వరాజ్య స్థాపన కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహిళలకు గౌరవం, రైతులకు రక్షణ, ప్రజల ఆస్తి ప్రాణాలకు భద్రత కల్పించిన మహోన్నత పాలకుడిగా శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. యువత శివాజీ మహారాజ్ సాహసస్ఫూర్తిని, దేశభక్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం ఐక్యంగా పనిచేయాలని కోరారు. వచ్చే సంవత్సరానికల్లా కోలుకొండలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో వీరయ్య, శివాజీ, శేఖర్ రావు ,మల్లయ్య, కిరణ్, పాల్గొన్నారు.

# ఘనంగా బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ జయంతి

## - వేడుకలు నిర్వహించిన శివాజీ ఉత్సవ సమితి కమిటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



ఆత్మకూరు, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): బహుజన సామ్రాజ్య స్థాపకులు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఆత్మకూరులో చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూలమాలలు సమర్పించి జయంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .వక్తలు మాట్లాడుతూ బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపనలో ఆయన చూపిన సంకల్పం, న్యాయపరిపాలన, ప్రజల పట్ల చూపిన మమకారం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. సామాజిక సమగ్రత, సాహసస్ఫూర్తి వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి -రాజు, ప్రముఖ న్యాయవాది టింగిల్ కార్ సత్యనారాయణ, నాగ బండి శివప్రసాద్,ఉప్పునూతుల శంకర్ జి, బూర కిషోర్, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర

## - శోభయాత్ర ప్రారంభించిన సీఐ సత్యనారాయణ రెడ్డి





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్: జనగామ జిల్లా కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి వేడుకలు పురస్కరించుకొని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐ సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి స్థానిక రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ వరకు డీజే చెప్పులతో టపాసులు కాలుస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ గా బయలుదేరి అంగరంగ వైభవంగా కనుల పండుగగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ సేవలు కొనియాడుతూ ధర్మానికి ప్రతిరూపంగా నిలిచాడు. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి ఊచ కోత కోసి వెన్నులో వణుకు పుట్టించిన ఘనత మన శివాజీ ది. భారతదేశం వైపు చూడాలంటే వెనుకాడేవారు. హిందువులందర్నీ ఐక్యం చేసిన వీరుడు. ప్రతి ఒక్క యువకుడు చత్రపతి శివాజీ ని స్ఫూర్తిగా తీసుకొని ధర్మం వైపు నడవాలని సూచించారు.

# నందిగామ గ్రామంలో శివాజీ జయంతి వేడుకలు



నల్లబెల్లి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య, నందిగామ గ్రామంలో గురువారం శివాజీ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శంగా తీసుకొని కార్యక్రమాలు చేయాలని గ్రామ పెద్దలు కోరారు. కార్యక్రమంలో కుల పెద్దమనిషి చెట్టుపల్లి యాదగిరి , చెట్టుపల్లి దామోదర్ గాజుల పార్టీ, కిషన్ రావు, లింగమూర్తి, వెంకటేష్, రాజేష్, రాజేందర్ పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి



బచ్చన్నపేట ఫిబ్రవరి19 మేజర్ న్యూస్ సూర్య : బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. బచ్చన్నపేట ఎస్సై ఎస్.కె. హమీద్ తెలిపిన వివరాల ప్రకారశీ జనగామ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన తాళ్ళపెల్లి సారయ్య (37) గత కొన్ని సంవత్సరాలుగా కొలనుపాకలో తన కుటుంబంతో నివసిస్తూ పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. సారయ్య తన స్వగ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నెలవారి చిట్టీలు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

## - ఘరానా మోసానికి పాల్పడ్డ కిషోర్ రెడ్డి

## - దర్యాప్తు ప్రారంభించిన సీఐ రంజిత్ కుమార్

శాయంపేట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పెరుమాండ్ల కిషోర్ రెడ్డి కొంతమంది వ్యక్తుల నుండి పెరుమాండ్ల చిట్టి ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో చిట్టీలు డబ్బులు వసూలు చేసి ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆరేపల్లి గ్రామానికి చెందిన గుండారపు కిరణ్ రెడ్డి మరియు మరి కొంతమంది బాధితులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని సిఐ రంజిత్ కుమార్, ఎస్సై పరమేశ్వర్ తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిషోర్ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు. కష్టపడి పని చేసి చిట్టీలు వేస్తే కిషోర్ రెడ్డి నమ్మించి మోసం చేశాడని బాధితులు వాపోయారు. చిట్టి డబ్బులు అడగడానికి ఇంటికి వెళితే డబ్బులు అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. చిట్టి వేసే సమయంలో మీరు ఎప్పుడు అడిగితే అప్పుడు చిట్టి డబ్బులు తీసుకోవచ్చని ఎంతగానో నమ్మపలికాడని, చిట్టి సమయము అయిపోయిన తర్వాత చిట్టి డబ్బులు అడిగితే బెదిరిస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కిరణ్ రెడ్డి తో పాటుగా కొత్త ఇంద్రసేనారెడ్డి, ప్రత్యూష, కాండ్రాతి రాజు, మురహరి స్వరూప, అఖిల్, భాషని పవన్ వేరే కాక మరి కొంతమంది కిషోర్ రెడ్డి వద్ద చిట్టీలు వేశారని అన్నారు. వీరంతా కిషోర్ రెడ్డి దాసి ఇచ్చిన చిట్టి బుక్కులను కూడా దరఖాస్తుతో పాటుగా పోలీస్ స్టేషన్లో అందజేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పి రంజిత్ రావు తెలిపారు. ఇంకెవరైనా కిషోర్ రెడ్డి బాధితులు ఉంటే శాయంపేట పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సిఐ తెలియజేశారు.

# జనగామ ఛైర్మన్ కడకంచి బాలమణి,వైస్ చైర్మన్ బూష పర్వతాలు యాదవలు శాలువతో సన్మానం



జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ ): జనగామ లో కొత్తగా ఎన్నికైన ఛైర్మెన్ కడకంచి బాలమణి,వైస్ ఛైర్మెన్ బూష పర్వతాలు కౌన్సిలర్ మామిడాల రజిత - రాజు లను శాలువా పూలబొకే లతో సత్కరించిన యాదవ సంఘం కులస్తులు నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజాసేవ చేస్తానని అన్నివేళలో అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్యలు ఐనా త్వరగా పరిష్కారం చేస్తానని నామీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపిన ఛైర్మెన్ కడకంచి బాలమణి -శ్రీనివాస్ అలాగే వైస్ ఛైర్మెన్ బూష పర్వతాలు మాట్లాడుతూ అందరి సహకారంతో గెలిచి వైస్ ఛైర్మెన్ అయ్యాను ఇప్పుడు నేను అందరికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈకార్యక్రమంలో కానుగంటి ముత్తయ్య యాదవ్, పోతర్ల వినోద్ బాబు, ఆవుల భాస్కర్, ఆవుల శ్రీనివాస్, కూకట్ల కాశినాథ్, గంగుల మల్లయ్య, కూకట్ల ఉప్పలయ్య, శారజీ బాబు,రాపోతుల అశోక్ కూకట్ల శ్రీకాంత్, కానుగంటి మధు, కానుగంటి సందీప్, పోతర్ల చరణ్, రాపోతుల ఆంజనేయులు, బండి రాజు, పోతర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## - జనగామ జిల్లా కోఆర్డినేటర్ (డిసిఓ) పి.శ్రీనివాసరావు

జనగామ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల్లో ప్రవేశం కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జనగామ జిల్లా సాంఘిక సంక్షేమ విద్యాలయాల సంస్థ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22వ తేదీన నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. జనగామ జిల్లా పరిధిలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలలో (జనగామ, పాలకుర్తి, జాఫర్ఘడ్, స్టేషన్ ఘనపూర్) 2016 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నట్టు తెలిపారు. హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేయని వారు త్వరగా డౌన్లోడ్ చేసుకోవాలని తెలపడం జరిగింది. హాల్ టికెట్లో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే దానికి సంబంధించిన సరైన ధ్రువీకరణపత్రాలు తీసుకొని పరీక్ష రోజున పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని తెలపడం జరిగింది. పరీక్షా కేంద్రాన్ని ఒకరోజు ముందుగానే చూసుకోవాలని సూచించారు. పరీక్షా సమయానికి ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్, పరీక్షాప్యాడ్, బ్లూ, బ్లాక్ పెన్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.

# కటాక్ష పూర్ లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



ఆత్మకూరు ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆరెకులస్తులు ఘనంగా నిర్వహించారు. శివాజీవిగ్రహానికిపూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించుకున్నారు. బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా వీరుడుగా పేరుగాంచారన్నారు. స్త్రీలను గౌరవించి దేశానికి వన్నెతెచ్చిన ధీరుడని కొనియాడారు. యువత శివాజీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మమ్మద్ షబానా గఫూర్, వార్డు సభ్యులు వాడుకారి రాజు ,సతీష్ ఆరె కుల సంఘ నాయకులు తిప్పారపు కిషన్ రావు,సురావు యువరాజు,కుడుతాల రమేష్, ఇరువాల యుగేందర్,లింగదారి రమేష్, సావూరే సుధాకర్, బాసిడి ఆగయ్య, బాసిడి వంశీ ,శశి, రఘు,లింగరావు, రాజు ,నాగార్జున, శంకర్ రావు,రాజేశ్వరరావు ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.